DATE: 09-04-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 10

పేజీలు - 08
వెల: రూ 5/-

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,





ధాన్యం కొనుగోళ్లపై 11న ఢిల్లీలో ధర్నా ఏర్పాట్లను పరిశీలించిన టీఆర్ఎస్ నేతలు 2లో



డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా హైదరాబాద్ డ్రగ్స్ వ్యవహారంలో కేసీఆర్ ఉదాసీనత 2లో



## యువకుల బూస్టర్ డోస్‌కు కేంద్రం అనుమతి

### రేపటి నుంచే అందుబాటులోకి

న్యూఢిల్లీ,ఏప్రిల్8: కరోనా వ్యాక్సిన్ పై కేంద్ర వైద్యారోగ్యశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. 18ఏండ్లు పైబడిన వారందరూ బూస్టర్ డోస్ తీసుకునేందుకు అనుమతి ఇచ్చింది. రెండో డోసు తీసుకుని 9 నెలలు పూర్తైన వారందరూ ప్రైవేట్ వ్యాక్సినేషన్ సెంటర్లలో బూస్టర్ డోస్ తీసుకోవచ్చని సూచించింది. అయితే ఫ్రంట్ లైన్ వర్కర్లు, 60 ఏండ్లు పైబడిన వారికి మాత్రమే కేంద్రం బూస్టర్ డోసును ఉచితంగా ఇస్తోంది. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 96శాతం మంది ఫస్ట్ డోస్ తీసుకోగా.. 86 శాతం మంది రెండో డోసు తీసుకున్నారు. యూకే, చైనాలో కొత్త వేరియంట్ వేగంగా విస్తరిస్తుండటంతో.. 18ఏండ్లు పైబడిన ప్రతిఒక్కరు బూస్టర్ డోసు తీసుకునేందుకు వీలు కల్పిస్తున్నామని వైద్యారోగ్య శాఖమంత్రి మన్?సుఖ్ మాండవీయ తెలిపారు. ఏప్రిల్ 10, ఆదివారం నుంచి 18 ఏండ్లు నిండిన వారందరూ బూస్టర్ డోస్ తీసుకోవచ్చని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదర్ పూనావాలా స్వాగతించారు. బూస్టర్ డోసు తీసుకోని వారిని చాలా దేశాలు అనుమతించని పరిస్థితుల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. - మిగతా 2లో

## బ్యాంకు మోసాలను అరికట్టే యత్నం

### ఎటిఎంల నుంచి కార్డు లేకుండా నగదు విత్‌డ్రా

- కార్డ్ స్కిమ్మింగ్, కార్డ్ క్లోనింగ్ లాంటి చర్యల నిరోధం
- ప్రస్తుత పరిస్థితుల్లో ధరల పెరుగుదల తప్పదు
- ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి



ముంబై,ఏప్రిల్8:
బ్యాంకు మోసాలను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కార్డు లేకుండానే ఏటీఎం నుంచి నగదును ఉపసంహరించుకునేలా.. అన్ని బ్యాంకులను అనుమతించాలని ప్రతిపాదించింది. ప్రస్తుతం కార్డు రహిత నగదు ఉపసంహరణ కొన్ని బ్యాంకుల్లోనే అందుబాటులో ఉంది. ఇకనుంచి అన్ని బ్యాంకుల్లో, ఏటీఎం నెట్‌వర్క్‌ల్లో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తేవాలని ఆర్బీఐ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో సులభతర లావాదేవీలతో - మిగతా 2లో

## ఉధృతంగా రైతుల ఆందోళన

### రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ నిరసన కార్యాక్రమాలు

### ఇండ్లపై నల్ల జెండాలు ఎగరేసిన మంత్రులు

### గ్రామాల్లో నిరసన ర్యాలీలతో హోరెత్తిన ఆదోళనలు



- ఆర్మూర్‌లో టిఆర్ఎస్ భారీ ర్యాలీ
- నల్లజెండాలతో పార్టీ శ్రేణుల హల్‌చల్
- కేంద్రమే వడ్లు కొనాలన్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
- కేంద్రం దిగివచ్చే వరకు పోరాడుతామన్న గంగుల
- ఇంటిపై నల్లజెండా ఎగురేసి నిరసన
- బీజేపీ నేతలు దమ్ముంటే ధాన్యం కొనిపించాలి
- లేకుంటే వారికి ప్రజలే బుద్ధ చెబుతారు
- నల్లజెండా ఎగురేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- కేంద్రం తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్8:
యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై జిల్లాలవ్యాప్తంగా రైతులతో కలిసి టీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు కొనసాగుతున్నాయి. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి కేంద్రంపై టీఆర్ఎస్ పోరాటాన్ని ఉధృతం చేసింది. పల్లె, పట్టణం, ఊరు, వాడను ఏకం చేస్తూ తెలంగాణ ధాన్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేస్తూ పోరాటాలకు దిగింది. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం పట్టణ, గ్రామాల్లో రైతులు, పార్టీ కార్యకర్తలు నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. కొన్ని చోట్ల రైతులు స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బైక్ ర్యాలీలు నిర్వహించారు. మోదీ దిష్టి బొమ్మలు దహనం చేస్తూ..శవయాత్రలు నిర్వహించారు. బీజేపీ వ్యతిరేకంగా గ్రామాల్లో నల్ల జెండాలు ఎగుర వేస్తూ ప్రజలు తమ నిరసనను తెలియజేస్తున్నారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కేంద్రమే కొనుగోలు చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ పార్టీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా శుక్రవారం వేల్పూర్ మండల కేంద్రంలోని తన ఇంటిపై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నల్ల జెండా ఎగరవేశారు. తెలంగాణ వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అలాగే తన ఇంటిపై మంత్రి గంగుల కమలాకర్ నల్ల జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీసం బీజేపీ రైతుల కోసమైనా ధాన్యం కొనాలన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి కొనుగోళ్ల బాధ్యతను తీసుకోవాలన్నారు. - మిగతా 2లో

## కోరుట్లలో చెందిన ముగ్గురు జనశక్తి పార్టీ సభ్యుల అరెస్ట్

### చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు

### జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సింధు శర్మ



కోరుట్ల ఏప్రిల్ 08(ప్రజా మంటలు) :
కోరుట్ల పట్టణ శివారులోని కొనరావుపేట ఎక్స్ రోడ్ వద్ద కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీ నిర్వహించగా జనశక్తి కేంద్ర కమిటీ సభ్యులు, జనశక్తి పార్టీ నాయకులు కూర రాజన్న, జనశక్తి పార్టీకి మళ్లీ పునరుజ్జీవం పోయాలన్న కూర రాజన్న ఆదేశాల మేరకు వంజర కులానికి చెందిన పోహునుక సురేందర్ అలియాస్ విశ్వనాథ్, కొరియర్ చేట్టి రాజేశ్వర్, రవీందర్, రామన్నపాలి , లను అరెస్టు చేసినట్లు విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సింధూ శర్మ ప్రకటించారు.

- మిగతా 5లో

## తూనికలు కొలతల శాఖలో నకిలీ రశీదుల గోల

### అధికారుల అవినీతి-అక్రమాలపై ఫిర్యాదు చేసినందుకు కక్ష్య సాధింపు- రిపేరర్ల ఆరోపణ




కరీంనగర్ ఏప్రిల్ 8 (ప్రజామంటలు) : నకిలీ రశీదులతో లక్షలు కొల్లగొట్టారని వస్తున్న ఆరోపణలు అవాస్తవాలని,ఈ అంశంలో తాము సీసీఎస్ పోలీసులకు అన్ని విధాల సహకరిస్తామని, ఎలాంటి విచారణకైనా సిద్ధమని తూనికలు, కొలతల శాఖకు అనుబంధంగా పని చేస్తున్న కరీంనగర్ లైసెన్స్ హోల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యూ. రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని లీగల్ మెట్రాలజీ రాష్ట్ర కార్యాలయంలో విమల్ బాబు అనే అధికారి కనుసన్నల్లో

- మిగతా 5లో

## ఉక్రెయిన్‌పై రాకెట్ దాడులతో విరుచుకుపడుతోన్న రష్యా

### రైల్వే స్టేషన్‌పై రాకెట్ దాడి

### 30 మంది మృతి.. 100 మందికి పైగా గాయాలు



## సీఎం జిల్లాలో హరితహారానికి రక్షణ కరువు..


### -హరిత హారంలో నాటిన చెట్లు అగ్నికి ఆహుతి..
### - చోద్యం చూస్తున్న ఎంపీడీవో..
### - ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు..



హుస్నాబాద్ ఏప్రిల్ 8 (ప్రజా మంటలు) :
వృక్షో రక్షితి రక్షితః అనే నినాదంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బంగారు తెలంగాణకు బాసటగా నిలిచిన హరితహారం గుంటూరు పల్లి గ్రామంలో అగ్నికి ఆహుతి అయినా, చెట్లను నరికివేసినా అధికారులు మౌనంగా చూస్తున్నారుని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది... హుస్నాబాద్ మండలం గుంటూర్ పల్లి గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి అనే రెడ్డిఇన్నారెడ్డి,అనే రైతు పొట్లపల్లి పరివేద రహదారికి సమీపంలో శ్రీహరి అనే రైతు వద్ద 15 ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఆ వ్యవసాయ భూమి కి ఆనుకొని రహదారికి ఇరువైపులా హరితహారం పథకం కింద 20 చెట్లు నాటడం జరిగింది. హరితహారం పథకం కింద నాటిన ఆ 20 చెట్లను, పత్తి కర్ర వేసి, కాల్చేసాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.
గుంటూరు పల్లి గ్రామంలో తిరుమల్ రెడ్డి ఇన్నారెడ్డి, ఇంటి సమీపంలో హరితహారం కింద నాటిన 18 చెట్లను నరికి తన

- మిగతా 5లో

## ప్రజానాడి




## శాయంపేట వద్ద ఘోరరోడ్డు ప్రమాదం

### కూలీల ఆటోను ఢీకోన్న లారీ.. ముగ్గురు మృతి

### ప్రమాద ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

హనుమకొండ,ఏప్రిల్8:
హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని మాందారిపేట వద్ద శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మరో తొమ్మిది మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను - మిగతా 2లో

## రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగింది

### కేటీఆర్‌ను పక్కన పెట్టేందుకే గవర్నర్ ఇష్యూ

### గవర్నర్ తన అధికారాలను వినియోగించుకోవాలి

### మీడియాతో రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్8:
గవర్నర్ ఢిల్లీ పర్యటనతో కీలక అంశాలు చర్చకు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గవర్నర్ తక్షణమే తన అధికారాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర విభజన చట్టం ద్వారా ఏ రాష్ట్ర గవర్నర్‌కు లేని అధికారాలు..తెలంగాణ గవర్నర్‌కు ఉన్నాయని గుర్తుచేశారు. కుటుంబంలో ఉన్న సమస్యలను తప్పించుకునేందుకు.. కేసీఆర్ గవర్నర్‌ను సాకుగా చూపుతున్నారన్నారు. కేటీఆర్ తనను సీఎం చేయాలని కేసీఆర్‌పై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. గవర్నర్‌తో సఖ్యత లేనప్పుడు కేటీఆర్‌ను సీఎం చేయడం కష్టమని.. కేసీఆర్ కుటుంబ సభ్యులతో - మిగతా 2లో

## యువకుల బూస్టర్ డోస్‌కు
# కేంద్రం అనుమతి

**మొదటిపేజీ తరువాయి..**

అయితే, బూస్టర్ డోసు వినియోగానికి అనుమతించిన తర్వాత కొవిషీల్డ్ డోసు ధర రూ.600 (పన్నులు అదనం)కే అందుబాటులోకి తెస్తామన్నారు. దీనితోపాటు కొవాక్స్ బూస్టర్ డోసు ధర రూ.900 (పన్నులు అదనం)గా ఉంటుందని ఓ జాతీయ వార్తా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అదర్ పూనావాలా వెల్లడించారు. 18ఏళ్ల పైబడిన వారందరికీ ఏప్రిల్ 10 (ఆదివారం) నుంచి ప్రైవేటు వ్యాక్సినేషన్ కేంద్రాల్లో ప్రికాషన్ డోసు పంపిణీ చేయనుంది. రెండో డోసు తీసుకుని 9 నెలలు పూర్తయిన వారందరూ ప్రికాషన్ డోసు తీసుకోవచ్చు. తొలి రెండు డోసులు ఏ టీకా తీసుకున్నారో.. ప్రికాషన్ డోసు కూడా అదే తీసుకోవాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ వ్యాక్సినేషన్ కేంద్రాల్లో ప్రస్తుతమున్న తొలి, రెండు డోసుల పంపిణీ అలాగే కొనసాగుతుందని కేంద్ర ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇదిలాఉంటే, దేశవ్యాప్తంగా 15ఏళ్లు పైబడిన 96శాతం మంది కనీసం ఒక డోసు తీసుకోగా.. 83శాతం మంది రెండు డోసులు తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకు 2.4కోట్ల మంది ఆరోగ్య కార్యకర్తలు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు ప్రికాషన్ డోసు (మూడో డోసు) తీసుకోగా.. 12-14 ఏళ్ల వారిలో 45 శాతం మందికి తొలి డోసు అందించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది.

# రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగింది

**మొదటిపేజీ తరువాయి..**

చెబుతున్నారన్నారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారంటే.. తెలంగాణ లో వైద్యం పడకేసినట్లే కదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో కుక్కలు, పిల్లులు, ఎలుకలు పెత్తనం చెలాయిస్తున్నాయని ఎద్దేవా చేశారు. వర్సిటీల్లో ఖాళీలున్నాయని గవర్నర్ అఫీషియల్‌గా నివేదిక ఇచ్చిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ రాజ్‌భవన్‌లో ఉగాది వేడుకలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి..బండి సంజయ్ ఎందుకు రాలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్‌కు కోపం వస్తుందనే కిషన్‌రెడ్డి, సంజయ్ రాలేదన్నారు. కిషన్‌రెడ్డి సిటీలో ఉండి ఎందుకు రాజ్‌భవన్‌కి వెళ్లలేదని రేవంత్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణలో పరిపాలన గాడి తప్పిందని వెంటనే గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ తన కొడుకుని సీఎం చేయలేక తప్పించుకోవడం కోసం రాజ్ భవన్‌తో గొడవ పెట్టుకుంటున్నారని గవర్నర్ ఢిల్లీలో చెప్పార న్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం జీహెచ్ఎంసీ గవర్నర్ పరిధి అని.. గవర్నర్‌కి సెక్షన్ 8 ప్రకారం విశేష అధికారులున్నాయి.. పరిపాలన గాడి తప్పింది కాబట్టి.. గవర్నర్ జోక్యం చేసుకోవాలన్నారు. డ్రగ్స్ మహమ్మారిపై గవర్నర్ తమిళిసై చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు వినకపోతే కేంద్రానికి లేఖ రాయాలని సూచించిన ఆయన.. కేంద్ర అధికారులతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు.. గవర్నర్ విచక్షణ అధికారాలను ఉపయోగించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇక, గవర్నర్ గారి తల్లి భౌతికకాయాన్ని సొంత గ్రామానికి పంపేందుకు హెలికాప్టర్ ఇస్తే ఏమైంది? అని సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు.. గవర్నర్‌కి సానుభూతి చెప్పాల్సిన బాధ్యత సీఎం మీద ఉందన్న ఆయన.. బాధ్యతా రహిత్యంగా వ్యవహారం చేస్తారని అనుకోలేదన్నారు.. అయితే, ఇదే సమయంలో.. గవర్నర్ ప్రతీ చర్యను సమర్థించడం లేదన్నారు. ఇది కేసీఆర్-తమిళిసై సమస్య కాదన్న ఆయన.. సీఎం -గవర్నర్ వ్యవస్థ మధ్య ఇది సరికాదని హితవుపలికారు.. మరోవైపు, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఇద్దరూ బీజేపీ నాయకులు కదా వారికి టీఆర్ఎస్ ఓటేసి.. గవర్నర్ బీజేపీ కార్యకర్త అంటే ఎలా అని నిలదీశారు.. అవసరం కోసం ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు..

## బ్యాంకు మోసాలను
# అరికట్టే యత్నం

**మొదటిపేజీ తరువాయి..**

పాటు.. కార్డు లేకపోవడం వల్ల క్లోనింగ్, స్కిమ్మింగ్ వంటి మోసాలు తగ్గుతాయని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. దీని కోసం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌ను ఉపయోగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఏటీఎం నెట్‌వర్క్‌లు, బ్యాంకులకు త్వరలోనే మార్గదర్శకాలు జారీచేయనున్నట్లు తెలిపారు. నాన్ బ్యాకింగ్ ఆపరేటింగ్ యూనిట్స్‌లో కూడా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌ను ప్రోత్సహించనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు. ఇందుకు అవసరమైన సవరణలు చేయనున్నట్లు చెప్పారు. డిజిటల్ పేమెంట్ మోడ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు సైబర్ మోసాలు జరగకుండా చూడాలన్నారు. సైబర్ భద్రతపై త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన ద్రవ్య పరపతి విధాన ప్రకటనను ఆయన ప్రకటించారు. కార్డ్ లెస్ విత్‌డ్రా ద్వానా వినియోగదారుడు తన వద్ద డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేకున్నా ఏటీఎం నుంచి నగదును విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కార్డ్ స్కిమ్మింగ్, కార్డ్ క్లోనింగ్ లాంటి చర్యలను కూడా అడ్డుకోవచ్చని ఆయన అన్నారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డుల జారీని ఆపేది లేదని ఆర్బీఐ గరవ్నర్ తెలిపారు. ఆ కార్డులను కేవలం క్యాష్ విత్‌డ్రాల కోసమే కాదు అని, వాటిని రెస్టారెంట్లు, షాపులు, విదేశీ టూర్ల సమయంలో వాడుకునే వీలుందన్నారు. ఆ కార్డులను ఎప్పటికీ కంటిన్యూ చేస్తామన్నారు. కార్డు మోసాలు పెరుగుతున్న క్రమంలో అన్ని బ్యాంకులు దీనిని పాటించాలని సూచించింది. ఇకపోతే నిపుణుల అంచనాలను నిజం చేస్తూ.. కీలక వడ్డీ రేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా ఉంచుతూ ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. దేశీయంగా ద్రవ్యోల్బణం పైపైకి ఎగబాకుతున్నా.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముడి చమురు ధరల పెరుగుదల వంటి అంతర్జాతీయ పరిస్థితుల మధ్య ఈసారి కూడా కీలక రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. రెపోరేటు 4 శాతంగా ఉంచగా రివర్స్ రెపో రేటును 3.35 శాతంగా కొనసాగించనున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు 4.25 శాతంగానే ఉండనుంది. 2020 మే 22న చివరిసారిగా వడ్డీ రేట్లలో మార్పులు చేసింది ఫలితంగా రెపో రేటు చరిత్రలో కనిష్ఠమైన 4శాతానికి దిగొచ్చింది.భారత ఆర్థిక వ్యవస్థ సరికొత్త, పెను సవాలును ఎదుర్కొంటోందని రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు శక్తికాంత దాస్. ఒమిక్రాన్‌ను సమర్థంగా ఎదుర్కోవడం వల్ల కలిగిన లాభాలను.. భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల కారణంగా కోల్పోవాల్సి వచ్చిందని వివరించారు. అయితే.. విదేశీ మారక నిల్వలు పుష్కలంగా ఉన్నాయని.. ఆర్థిక వ్యవస్థను రక్షించేందుకు ఆర్‌బీఐ సర్వసన్నద్ధమై ఉందని స్పష్టం చేశారు. భారత దేశ ఆర్థిక వృద్ధిపై యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతుందని అంచనా వేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు అంచనాలను 7.2 శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపారు. పెట్రో మంటతో ద్రవ్యోల్బణం మరింత(4.5శాతం నుంచి 5.7శాతానికి) పెరుగుతుందని, వంట నూనెల ధరలు కొంతకాలం అధికంగానే ఉంటాయని చెప్పారు.

## శాయంపేట వద్ద ఘోరరోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. బాధితులంతా పత్తిపాక గ్రామానికి చెందినవారని వెల్లడించారు. ప్రమాద సమయంలో ఆటోలో 25 మంది మహిళా కూలీలు ఉన్నారని చెప్పారు. వారంతా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లిలో మిర్చి తోట ఏరడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందిన ఘటనపై మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరో 8 మందికి తీవ్రగాయాలు కావడం పట్ల తీవ్ర విచారం తెలిపారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వాఅండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాగా, శాయంపేట మండలం పత్తిపాక నుంచి మొగుళ్లపల్లికి మిరపతోట పనులకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మంత్రి ఆదేశించారు.

## డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా హైదరాబాద్

- డ్రగ్స్ వ్యవహారంలో కేసీఆర్ ఉదాసీనత
- డ్రగ్స్ దందాతో టీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం
- డ్రగ్స్‌తో సంబంధం కారణంగానే కేసీఆర్ నిర్లక్ష్యం
- మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్,ఏప్రిల్8: హైదరాబాద్ డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మారడానికి సీఎం కేసీఆర్ కారణమని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ డ్రగ్స్ విషయం గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని ఆయన అన్నారు. నగరంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే సొంతూళ్లకు రమ్మని ఒత్తిడి చేస్తున్నారన్నారు. నాంపల్లి బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ వ్యవహారంలో కెసిఆర్ ఉదాసీనంగా ఉన్నారని మండిపడ్డారు. 'హైదరాబాద్ ను మాఫియా, డ్రగ్స్ కు అడ్డాగా మార్చిన ఘనత కేసీఆర్‌ది, టీఆర్ఎస్‌దని అన్నారు. పంజాబ్ ప్రభుత్వం మారినట్లే.. డ్రగ్స్ దందాతో టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కూలిపోనుంది. ఉడ్తా పంజాబ్ మాదిరిగానే.. ఉడ్తా హైదరాబాద్ కూడా వస్తదన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణలో డ్రగ్స్ దందా నడుస్తోంది. కేసీఆర్ కుటుంబ సభ్యుడికి తెలంగాణలో 112 వైన్స్ షాపులున్నాయి. డ్రగ్స్ కేసులో విచారణ చేసిన అధికారులను సైతం ఢిల్లీకి పంపారు. విచారణ పేరుతో 2015 నుంచి ఏం సాధించారో కేసీఆర్ చెప్పాలన్నారు. డ్రగ్స్ కేసులో తన కుటుంబానికి సంబంధం ఉన్నందునే ఈడీకి కేసీఆర్ సహరించలేదు. కేసీఆర్ విలనిజానికి.. ఒక ఐపీఎస్ బలైందని బండి సంజయ్ అన్నారు. గవర్నర్ వ్యవస్థను ఏ ప్రభుత్వ మైనా గౌరవించాల్సిందేనని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.గవర్నర్ తమకు ఏజెంట్‌గా ఉండాలని టీఆర్ఎస్ కోరుకుంటోందన్నారు. ప్రభుత్వం, గవర్నర్ వ్యవహారంలో బీజేపీ తలదూర్చదని చెప్పారు.డ్రగ్స్ ముఠాలను అరెస్ట్ చేయలేని వాడు దేశాన్ని బాగుచేస్తాడా?అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలను పట్టించుకునే వారే లేరని బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్ అడ్డాగా డ్రగ్స్ దందా నడుస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. అధికార పార్టీ తెరాస నేతల హస్తం ఉన్నందునే డ్రగ్స్ దందా నడుస్తోందన్నారు. డ్రగ్స్‌పై సమీక్షల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారన్న సంజయ్... పంజాబ్‌లో ప్రభుత్వం కూలేందుకు కారణం డ్రగ్స్ దందానే అని గుర్తు చేశారు. హైదరాబాద్‌లోనూ డ్రగ్స్ దందా విచ్చలవిడిగా నడుస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. డ్రగ్స్ తీసుకున్నారని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో 15 మందిని తొలగించిన అంశాన్ని ప్రస్తావించారు. వెయ్యి మందితో డ్రగ్స్ నిర్మూలిస్తామని గతంలో ప్రకటించారని... రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 2015 నాటి డ్రగ్స్ కేసు విచారణను మరుగున పడేశారని మండిపడ్డారు. డ్రగ్స్ కేసులో కెల్విన్‌ను అరెస్టు చేసి విచారించారని... కొందరి పేర్లు లీక్ చేసినా ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదన్నారు. డ్రగ్స్ కేసు వివరాలు అందించాలని ఈడీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని... అయితే రాష్ట్ర ప్రభుత్వం సహకరించట్లేదని ఈడీ హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. ఈడీకి అన్ని ఆధారాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించినట్లు బండి సంజయ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోతే తిరిగి హైకోర్టును ఆశ్రయించాలని చెప్పిందని పేర్కొన్నారు. ఆధారాలు ఇవ్వనందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఈడీ కోర్టు ధిక్కరణ పిటిషన్ వేసిందన్నారు. కొందరి పేర్లు లీక్ చేసినా ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. డ్రగ్స్ తీసుకున్న వారిని వదిలేసి... మిగతావాళ్లపై కేసులు బనాయిస్తారు.

## గవర్నర్ల వ్యవస్థ అనవసరం

హైదరాబాద్,ఏప్రిల్8: గవర్నర్ల వ్యవస్థపై సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టడం, కేంద్రానికి అనుకూలంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించడం అనే విధంగా గవర్నర్ల వ్యవస్థ మారిపోయిందన్నారు. మోదీకి వ్యతిరేకంగా కేసీఆర్ మాట్లాడుతున్నప్పటి నుంచి గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. రాజ్ భవన్ చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయని నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగిపోయిందని గవర్నర్.. అమిత్ షాకు ఫిర్యాదు చేసిన విషయాన్ని నారాయణ ప్రస్తావించారు. గుజరాత్‌లోని ముంద్రా పోర్టు నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు డ్రగ్స్ సరఫరా అవుతుంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి వస్తున్న డ్రగ్స్‌ను గుజరాత్ కేంద్రంగా దేశమంతా విస్తరిస్తున్నారు. అట్లాంటి రాష్ట్రం నుంచి ఎంపీగా ఉన్న అమిత్ షాకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం తనకు మర్యాద ఇవ్వట్లేదని గవర్నర్ మాట్లాడుతున్నారు. బీజేపీ నాయకురాలిగానే రాజ్‌భవన్‌లో ఆమె ప్రవర్తిస్తున్నారు. బీజేపీ పద్ధతుల్లోనే ఆమె వ్యవహరిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థే సరికానే కాదు. ఈ వ్యవస్థ ఉత్సవ విగ్రహం లాంటిందని నారాయణ విమర్శించారు

## ఉధృతంగా రైతుల
# ఆందోళన

**మొదటిపేజీ తరువాయి..**

ఇన్ని ఆందోళనలతో అయినా కేంద్రం కళ్లు తెరవాలన్నారు. హర్యానా, పంజాబ్ కంటే ఇంకా తీవ్రంగా రైతు ఉద్యమం చేస్తామ న్నారు. పట్టణ, గ్రామాల్లో రైతులు, పార్టీ కార్యకర్తలు నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. కొన్ని చోట్ల రైతులు స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీంతో గ్రామాల్లో బీజేపీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నల్ల జెండాలు రెపరెపలాడుతున్నాయి. యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర వైఖరికి నిరసనగా రైతుల పక్షానా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన నివాసంపై నల్లజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాచివేత ధోరణికి నిరసనగా ఈ



నల్లజెండాను ఎగురవేశామన్నారు. సీయం కేసీఆర్, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ నల్లజెండాలను ఎగురవేసి రైతులకు సంఘీభావం తెలపాలని కోరారు. తెలంగాణ రైతన్నలు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయాలని, తెలంగాణ పట్ల కేంద్రం వివక్షను వీడనాడాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనేదాకా రైతుల తరపున కేంద్రంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఊరూరా ఇండ్లపై నల్లజెండాలు ఎగురవేలని, గ్రామ కూడళ్లలో కేంద్రం దిష్టిబొమ్మలు దహనం చేసి ఢిల్లీ వరకు ఈ నిరసన సెగలు తాకేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిరసర కార్యక్రమంలో భాగంగా నల్లగొండలోని తన నివాసంపై ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఉదయాన్నే నల్లజెండా ఎగుర వేశారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నల్లజెండా ఎగురువేశారు. రైతులు పండించిన ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జిల్లాలోని ఆర్మూర్‌లో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వేలాది సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో ఆర్మూర్ పురవీధుల్లో ర్యాలీ తీశారు. నల్ల జెండాలు చేతపట్టుకొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కేంద్రం ప్రతి గింజను కొనుగోలు చేసే వరకు ఉద్యమిస్తామని నినదించారు. కేంద్రం వడ్లు కొనేవరకు కొట్లాడుదామని, ఇందుకు రైతులంతా సన్నద్ధం కావాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని కేంద్రం చిన్నచూపు చూస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతులు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నారని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూడా ఉచితంగా 24గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, సాగునీటి ప్రాజెక్టులు తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఏ రా ష్ట్రంలో లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి తెలంగాణలో జరుగుతోందని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వమే అన్ని రాష్ట్రాలనుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లించాల్సిన డబ్బులు ఆలస్యం చేస్తే రైతులు ఇబ్బందులు పడతారని భావించిన తెలంగాణ ప్రభుత్వం వారిఖాతాల్లో జమ చేసిందన్నారు. తెలంగాణపై కేంద్రానికి చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో రెండు పంట లు పండిస్తున్న రైతుల ధాన్యాన్ని సేకరిస్తున్న కేంద్రం తెలంగాణ లో రైతులు పండించిన ధాన్యాన్ని ఎందుకు సేకరించదో రైతులకు వివరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కయ్యిందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చుతోంద న్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై టీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ తన వైఖరిని మార్చుకొని ప్రస్తుత యాసంగిలో రైతులు పండించిన ప్రతి వడ్లగింజను కొనుగోలు చేయాలని మంత్రి వేముల ప్రశాంత రెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. కేంద్రప్రభుత్వ తీరును రైతులు గమనిస్తున్నారని, అదనుచూసి తగిన విధంగా సమాధానం చెబుతారన్నారు. ఈనెల 11న ఢిల్లీలో పెద్దఎత్తున నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. శుక్రవారం గ్రామాల్లో ప్రతి ఇంటిపై నల్లజెండా ఎగురవేసి నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించి తన ఇంటిపైనా మంత్రినల్లాజెండా ఎగురేశారు. ఈ సందర్భంగా కేంద్రం వైఖరపై మండిపడ్డారు. ప్రత్యేకించి కేందరమంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు. ఉప్పుడు బియ్యంపై విపరీత వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణ ప్రజలు నూకలు తినడం అలవాటు చేసుకోవాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అనడం ఆయన అహంకార పూరిత ధోరణికి నిదర్శనమని అన్నారు. కోటి 80లక్షల మంది రైతులు టీఆర్ఎస్ పార్టీ వెంట ఉన్నారని, రాష్ట్రంలో బీజేపీ స్థానం కోల్పోతుందన్న భయంతో రైతులపై కుట్ర రాజకీయం చేస్తోందని వివరించారు. రైతుపక్షాన జరిగే ఈ పోరాటానికి అన్ని వర్గాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. రైతులు పండించిన వరి పంటను కొనుగోలు చేసే వరకు పోరాటం ఆగదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఇచ్చిన మాట ప్రకారమే రైతులు పెద్దఎత్తున వరి పంటను వేశారని కేంద్రాన్ని ఒప్పించి యాసంగి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత ఆయనదేనని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు తెలంగాణ బిడ్డలైతే వరి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని లేదంటే రాజీనామా చేయాలని అన్నారు. పంజాబ్‌లో ఎలాంటి నిబంధనలు లేకుండా పంట కొనుగోలు చేసి తెలంగాణపై మాత్రం వివక్ష చూపుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రాంత రైతులు రోడ్డున పడ్డారంటే, రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారంటే కారణం కేంద్ర ప్రభుత్వం తమ బాధ్యతను విస్మరించడం వల్లనేనని ఆయన అన్నారు. కేంద్రప్రభుత్వం యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు చేసే వరకు తెలంగాణ రైతాంగం పక్షాన టీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణలో పండిన పంటలను కేంద్రమే కొనుగోలు చేయాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం పేచిపెడుతుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతానికి రుపాయి ఇవ్వనన్న అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి పట్టిన గతే కేంద్రమంత్రి పీయూష్‌గోయల్‌కు పడుతుందని రైతుల ఉసురు ఊరికేపోదని అన్నారు. టిఆర్ఎస్ ఆందోళనలో భాగంగా మంత్రి తన ఇంటిపై నల్లజెండాను ఎగురేశారు. టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నల్లజెండాలతో ప్రదర్శనచేశారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ తెలంగాణపై కేంద్రం కక్షపూరిత ధోరణి ప్రదర్శించడం తగదన్నారు. రాష్ట్రంలో యాసంగిలో రైతులు పండించిన పంటలను కేంద్ర ప్రభుత్వమే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలనిఅన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం తీరు బాధాకరమని అన్నారు. పంజాబ్ రాష్ట్రంలో ఒక విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఒక విధంగా కొనుగోలు చేపట్టడంతోనే కేంద్రం ఏ తరహాలో కక్షపూరిత ధోరణి ప్రదర్శిస్తుందో రైతులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ ప్రాంత రైతులను నూకలు తిని బతకమన్న కేంద్ర మంత్రికి, ప్రధాని మోదీ ప్రభుత్వానికి నూకలు చెల్లే కాలం ముందుందని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలోనూ తల్లిని చంపి బిడ్డను బతికించినట్టు ఉందనడం ప్రధానిమోదీ కుసంస్కారానికి నిదర్శనమని అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై 11న ఢిల్లీలో ధర్నా

### ఏర్పాట్లను పరిశీలించిన టీఆర్ఎస్ నేతలు
### 1500మంది పాల్గొంటార్న ఎమ్మెల్సీ పల్లా

న్యూఢిల్లీ,ఏప్రిల్8: ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 11న ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ ధర్నా చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో ఏర్పాట్లను ఎంపీలు సంతోష్ కుమార్, రంజిత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్ల అంశంపై కేంద్రం తీరును నిరసిస్తూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ నేతల ధర్నాకు ఏర్పాట్లు చేస్తున్నారు. టీఆర్ఎస్ నేతల ధర్నా ఏర్పాట్లను ఎంపీలు సంతోష్, రంజిత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 11న టీఆర్ఎస్ నేతల ధర్నా జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో పండించిన ధాన్యం కొనుగోళ్ల అంశంపై కేంద్రం తీరును నిరసిస్తూ టీఆర్ఎస్ నేతలు ధర్నాకు పిలుపు ఇచ్చారు.ఈనెల 11న టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ధర్నా చేస్తారని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కక్షసాధింపుతో కేంద్రం రైతుల ఉసురు తీస్తోందని దుయ్యబట్టారు. కేంద్రం తెలంగాణ నుంచి ధాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు. లేదంటే కేంద్రం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి తలా తోక లేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎద్దేవాచేశారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వరి ధాన్యం సేకరించేంత వరకు కేంద్రంపై పోరాటం కొనసాగుతోందని తేల్చిచెప్పారు. తెలంగాణ రైతులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ రైతులు 300 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే తెలంగాణ రైతుల పట్ల కక్షపూరితంగా ప్రవర్తిస్తుందన్నారు. పంజాబ్, హర్యానాలో



ధాన్యం సేకరించిన మాదిరిగానే తెలంగాణ నుంచి కూడా ఎఫ్‌సీఐ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ధర్నా చేస్తున్నామని తెలిపారు. కేంద్రం ధాన్యం సేకరించాలనే డిమాండ్‌తో ఇప్పటికే ప్రతి గ్రామం, మండలం, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేశామని గుర్తు చేశారు. తెలంగాణ ధాన్యాన్ని కేంద్రం సేకరించకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ తడాఖా, దమ్ము చూపిస్తామని పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. 1న ఢిల్లీలో చేపట్టబోయే ధర్నాకు 1500 మంది వరకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశరలోనే ఈ ధర్నా చేపడుతున్నామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రజాప్రతినిధులందరూ ధర్నాలో పాల్గొంటారని పలా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్ల జెండాలతో ప్రదర్శన



**రాయికల్ ఏప్రిల్ 08(ప్రజా మంటలు)** రాయికల్ పట్టణంలోని నాలుగో వార్డ్ లో కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న ద్వంద వైఖరి వడ్లు కొనక పోవడంతో తెరాస పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శివాజీ విగ్రహం వద్ద నల్ల జెండాల పదర్శన కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనాక రైతుల నడ్డి విరుస్తుంది అని కచ్చితంగా వేసవి కాలంలో వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు వల్లకొండ మహేష్,గౌడ్, కన్నక మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## 13 న ఛలో జగిత్యాల రైతు మహాధర్నా



**రాయికల్ ఏప్రిల్ 08(ప్రజా మంటలు) :** జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు రాయికల్ మండలం లోని వివిధ గ్రామాల్లో పర్యటించి ఈ నెల 13 వ తేదీన బుధవారం రోజున తల పెట్టినటువంటి రైతు మహాధర్నా జగిత్యాల్ పాత బస్టాండ్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున పదివేల మందితో ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షులు పన్నాల తిరుపతిరెడ్డి తెలియజేశారు... రైతు ఐక్య వేదిక అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి లో పండించిన అటువంటి వడ్ల కొనుగోలు కేంద్రాలను తిరిగి కొనుగోలు చేయాలని కొనుగోలు చేసేంత వరకు నిరసనలు ధర్నాలు చేపడతామని వారు మాట్లాడారు... ఇట్టి ధర్నా కు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.. ఇట్టి కార్యక్రమంలో రైతు నాయకులు సాయి రెడ్డి, నారాయణ, జలంధర్ రెడ్డి విజయ్ రెడ్డి,రమేష్ రెడ్డి , సత్యం, హనుమ దాస్, భయ్యని అంజి తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలో మార్త ఎల్లయ్య అనే దివ్యాంగుడు బ్యాంక్ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్నారు,అతని ఆర్థిక స్థోమత ఏమాత్రం బాగలేకపోవడంతో సి.ఐ. బాలాజీ వరప్రసాద్ దయార్ద్రహృదయంతో 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దాహనాన్ని అడ్డుకున్న బీజేపీ నేత..




**తిమ్మాపూర్ ఏప్రిల్08 (ప్రజామంటలు):** రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు భారత ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ ను దహనం చేయబోతున్న వారిని అడ్డుకున్న బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి రాజు గౌడ్. ఆయన మాట్లాడుతూ గులాబీ పార్టీ వాళ్ళు నన్ను ఏమి చేసినా సరే నేను దిష్టిబొమ్మ దహనం చేయనివ్వను అని అన్నాడు. దిష్టిబొమ్మపై పెట్రోల్ పొసే క్రమంలో తనపైన పెట్రోల్ పోసి అంటించిన సరే కానీ యావత్ భారత దేశాన్ని సురక్షితంగా పరిపాలించే నాయకుడి దిష్టిబొమ్మను దహనం చేస్తే చూస్తే చూస్తూ



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో గద్వాల జోగులంబ జిల్లాలో జరిగిన 40వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన తోట హృతిక్ సాయి, కోయిల్ కాప్ర్ నితిన్, గుంటుపల్లి కార్తిక్ లను నియమిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డా,, శంకర్ తెలిపారు.



మానకొండూర్ మండలంలోని పచ్చునుర్ గ్రామంలో మృతి చెందిన అంతడ్పుల అంజయ్య అంతిమయాత్రలో పాల్గొని, ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబాన్ని ఓదార్చిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరియు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే మరియు విప్ ఆరెపల్లి మోహన్.

## మూఢ నమ్మకాలు,రోడ్డు ప్రమాదాల పై పోలీస్ కళాబృందం ప్రదర్శన.



**చిగురుమామిడి ఏప్రిల్ 08 ( ప్రజ మంటలు) :** చిగురుమామిడి మండలం పరిధిలోని నవాబుపేట్ గ్రామంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో ఎస్సై దాస సుధాకర్ గారి ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందంచే 'కనువిప్పు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మంత్రతంత్రాలు, మూఢ నమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, ఆన్ లైన్ మోసాలు, మహిళా చట్టాలు, కుటుంబ కలహాలు, పేకాట ఆడుట వల్ల కలిగే నష్టాలు, మద్యం సేవించడం ద్వారా కలిగే అనర్థాలు, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు, ఈ మధ్య జరుగుతున్న ఆత్మహత్యలు మరియు వృద్ధులైన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, డయల్ 100 కు కాల్ చేసి పొందే సేవల గురించి, హాక్ ఐ యప్ గురించి, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, హెల్మెట్ వాడకం గురించి, గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గ్రామంలో ఎవరూ మద్యం, బెల్టు షాపులను నడపవద్దని, గుట్కాలు అమ్మవద్దని తెలిపారు. చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకోవద్దని మరియు పరిచయం లేని వ్యక్తులకు మీయొక్క ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్లు చెప్పవద్దని. ఆన్లైన్ లో జరుగుతున్న మోసాల గురించి మరియు సామాజిక రుగ్మతల గురించి కళాబృందం ప్రదర్శన ఆట , తో పాటలు మరియు నాటకం రూపంలో నవాబుపేట్ గ్రామ ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ దాస సుధాకర్ గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఎంపిటిసి. మంకు.స్వప్న, ఉప సర్పంచ్ రాజయ్య, దుస రాజశేఖర్, ఒదయ్య , దేవయ్య కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి



జనగామ ఏప్రిల్ 08 (ప్రజామంటలు) : యువత ఉపాధి మార్గాలు ఎంచుకొని ఆర్థికంగా స్థిరపడాలని జిల్లా పౌర సంబంధాల అధికారి కల్వల శ్రీనివాస్ రావు అన్నారు. జనగామ జిల్లా కేంద్రం జనగామ ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన కేర్ ప్లస్ మెడికల్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవడం ద్వారా కుటుంబానికి ఆసరాగా నిలవ వచ్చని తెలిపారు. యువత నైపుణ్యాలు పెంపొందించుకొని ఉత్తమ మానవ వనరుల గా తయారు కావాలని సూచించారు. ఎంచుకున్న రంగంలో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ ప్లస్ మెడికల్ షాపు యజమాని నీల నరేష్ బాబు,జనగామ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జాల రమేష్, జనగామ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మంగ శంకర్,జనగామ జర్నలిస్ట్ లు జంజాల జాన్, మరేడి వినయ్ కుమార్, బొడ్డు రంజిత్,హన్మకొండ రమేష్,రాజు,కర్ణాకర్,దొమ్మట అరుణ్, దామెర రాజు, మునిగంటి నాగరాజు, జిల్లా నాయకులు సీసా శ్రీధర్ గౌడ్,బక్క శీను,రవి, అజయ్, దయాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు..



**కరీంనగర్, ఏప్రిల్ 08( ప్రజామంటలు):** సినీ హీరో అల్లు అర్జున్ జన్మదిన వేడుకల సందర్భంగా అల్లు యువత జిల్లా అధ్యక్షుడు తమ్మనవేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలోనగరంలోని 8వ డివిజన్ అలుగునూర్ లో గల ప్రాథమిక పాఠశాలకు బెంచిలతో పాటు ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ, కరోనా నేపథ్యంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందనీ.. వారికి సరిపడా బెంచీలు లేకపోవడంతో పిల్లలు ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి రావడంతో బెంచీలను అందజేయడం జరిగిందని తెలిపారు. తమ పాఠశాలకు బెంచీలు, ఫ్యాన్లు అందజేసిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ అందరికీ టీచర్లు, విద్యార్థుల తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు చిన్నారుల చేత కేక్ కట్ చేయించి అల్లు అర్జున్ కు బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల సొసైటీ డైరెక్టర్ గోపు మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామశాఖ అధ్యక్షుడు కంది రాంచంద్రారెడ్డి, నాయకులు బొల్లాడి క్రిష్ణారెడ్డి, కాల్వ మల్లేశం, చిల్ల రాజమల్లు, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నవీన్, చిరంజీవి యువత పట్టణ అధ్యక్షులుదొగ్గలి శ్రీధర్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ వాసాల అఖిల్, గువ్వ సంతోష్, తాడూరి ప్రవీణ్, దాడి సంపత్, ఆలకుంట రాజేష్, ఉయ్యాల క్రాంతి, చిట్యాల శ్రీధర్, సాయి రామ్, విష్ణు, హరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి లక్ష్యమే టీఆర్ఎస్ ప్రభుత్వం



**రాయికల్ ఏప్రిల్ 08(ప్రజా మంటల) :** రాయికల్ మండల మగ్గ్యా నాయక్ తాండా గ్రామానికి చెందిన సునావత్ తిరుమల్ నాయక్ కు,70శాతం సబ్సిడీతో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయల విలువగల టాటా ఏస్ గోల్డ్ వాహనాన్ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్ధిదారునికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రాయికల్ కి గిరిజనులకు 33 వాహన యూనిట్లు ప్రభుత్వం కేటాయించిందని, వచ్చే సంవత్సరం లోపు అర్హులకు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్,సర్పంచ్ భూక్యా బందారి,ఉప సర్పంచ్ గంగాధర్ నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ అధికారి రామ్ నాథన్, ,ఎంపిడిఓ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న పూలే జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



**కరీంనగర్, ఏప్రిల్ 08( ప్రజామంటలు) :**, సామాజిక విప్లవ కారులు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతిరోజైన ఏప్రిల్ 11 వ తేదీని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో కూడా మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేసి వారి జీవిత చరిత్రలను పిల్లలకు పాఠాల రూపంలో నేర్పించాలని, స్థానిక ముకరంపుర లోని జ్యోతిబాపూలే మైదానంలో జ్యోతిబా పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కాస రాజు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పొశాల రవికుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు కాయతోజు బ్రహ్మచారి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఐల ప్రసన్న, లక్ష్మి పాల్గొన్నారు

## కాళోజీ పుట్టిన నాటికైనా కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేయండి



**హన్మకొండ ఏప్రిల్ 8 (ప్రజామంటలు) :** వేయి స్థంభాల గుడి ప్రాంగణంలోని కుడా గార్డెన్ లో జరిగిన కవుల, కళాకారుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గం శాసన సభ్యులు దాస్యం వినయ భాస్కర్ ను కలిసి హన్మకొండలో ఐదేండ్లుగా నత్తనడక నడుస్తున్న "కాళోజీ కళా క్షేత్రం" నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించాలని కోరుతూ వరంగల్ రచయితల సంఘం పక్షాన వినతి పత్రం సమర్పించారు. వరసం అధ్యక్షులు నల్లెల్ల రాజయ్య మాట్లాడుతూ వరంగల్ మహానగరంలోని హన్మకొండ నడిగడ్డన అయిదేండ్ల కిందట అతి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి కలల స్వప్నమైన "కాళోజీ కళాక్షేత్రం" నిర్మాణపనులు నత్తనడకన నడుస్తుండటం విచారకరమన్నారు. కళాకాక్షేత్రం నిర్మాణం పూర్తయితే కవులు,కళాకారులు సభలు సమావేశాలు, పుస్తకావిష్కరణలు నిర్వహించుకోవటానికి అందరికి అనువుగా వరంగల్ సాహిత్యలోకానికే కీర్తి కిరీటంగా ఉంటుందని కోరుతూ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ కు వినతి పత్రం ఇచ్చామన్నారు. వచ్చే సెప్టెంబర్ 9,2022 కాళోజీ పుట్టిన తేదీ నాటికి తమ శాయశక్తులా ప్రయత్నించి నిధులు రాబట్టి నిర్మాణం పూర్తి చేయించి సఫలీకృతులు కావాలని కవులు,కళాకారుల శ్రేయోభిలాషులుగా నిలిచి పోవాలని కోరామన్నారు. కార్యక్రమంలో పొట్లపల్లి శ్రీనివాసరావు, తిరునగరి నరేందర్ తో పాటు కవులు కళాకారులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఆర్థిక సహాయం.



**చిగురుమామిడి ఏప్రిల్ 08 ( ప్రజ మంటలు) :** చిగురుమామిడి మండలంఇందుర్తి గ్రామం లో ఇటీవల మరణించిన నడిగోట్టు కొమురవ్వ , కుటుంబాని పరామర్శించిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మృతికి గల కారణము తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సోన్నాయిల భరత్ , నడిగోట్టు శ్రీశైలం, సొన్నాయిల సంతోష్,నడిగోట్టు శ్రీను, నడిగోట్టు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన మంజులరెడ్డి



**చిగురుజుమిడి ప్ర్వప్ర్08 (ప్రజ జుంటలు) :** మండలంలోని సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముందు మంజులక్క యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి గారు మరియు గ్రామ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ తో కలిసి ప్రారంభించారు. మంజులక్క మాట్లాడుతూ చలివేంద్రం బాటసారుల దాహార్తిని తీర్చడానికి దోహదపడుతుందని,రోజురోజుకీ పెరుగుతున్న ఎండతీవ్రత తో తగిన జాగ్రత్తలు పాటించి,వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు..అనంతరం ఆంజనేయ స్వామి భక్తులకు కు అన్నప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ . మంజులక్క యువసేన చిగురుమామిడి మండల అధ్యక్షులు మంద శ్రీను, సభ్యులు అవినాష్ గౌడ్, గడ్డం విద్యాసాగర్ రెడ్డి, రాజు, కుమార్, లడ్డు, సాగర్, మహేష్, కృష్ణ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద లింగాపూర్ పాఠశాల లైబ్రరీ ప్రాంభం



**మనకొండూర్ ఏప్రిల్08 (ప్రజామంటలు):** ఇల్లంతకుంట మండలంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కవ్వం పెల్లి సత్యనారాయణ పెద్ద లింగాపూర్ స్కూలుకు లైబ్రరీ కొరకు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. లైబ్రరీ ప్రారంభోత్సవం డాక్టర్ కవ్వం పెల్లి అనురాధ సత్యనారాయణ చేతుల మీదుగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల పాలిట యమ పాశం తెరాస బీజేపీ ప్రభుత్వం -పులి ఆంజనేయులు గౌడ్



**కరీంనగర్, ఏప్రిల్ 08( ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో రైతుల పాలిట తెరాస బీజేపీలు రెండూ కూడా యమపాశాలుగా మారి రాష్ట్ర రైతుల పాలిట రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయి అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ తెరాస నేమో కేంద్రంలో ఉన్న బిజెపి వడ్లు కొనుగోలు చేయాలని బిజెపి ప్రభుత్వం ఏమో రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ఏమిటి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా కుమ్మక్కై పోటాపోటీగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రశ్నించే విషయం ఏమిటంటే ప్రపంచంలోఅధికారంలో ఉన్న ఏ పార్టీలు కూడా నిరసన కార్యక్రమాలు చేసిన పాపాన పోలేదు. ఇప్పటికైనా మొద్దునిద్ర ని వదిలి తక్షణమే రైతులకు ఒక క్లారిటీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు.



జనగామాలో డాన్యం కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ, ఇంటిపై నల్ల జెండా ఎగురవేసిన టి.ఆర్.ఎస్ జనగామ పట్టణ మహిళ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి.




మంత్రి గంగుల కమలాకర్ తన నివాసంలో నల్ల జెండా ఎగరేసి నిరసన తెలిపారు.



కరీంనగర్ 33 వ డివిజన్ భగత్ నగర్ లో తెరాసా శ్రేణులు పండుగ నాగరాజు, కిరణ్ సాయి, సాయిరాం, టింకు రావు కేంద్ర ప్రభుత్వం వరిదాన్యం కొనాలని నల్లజెండాలతో నిరసన.

# గవర్నర్ వ్యవస్థను తొలగించాల్సిందే !

తుమ్మితే ఊడే ముక్కు..కుక్కె మూతిపిందెలు..ఈ వ్యాఖ్యలు దివంగత ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్నప్పుడు పదేపదే అనేవారు. ఆయనను రామ్‌లాల్ అనే గవర్నర్ బర్తరఫ్ చేశారు. ఎన్టీఆర్ పదవీచ్యుతితో దేశమంతా రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ఎన్టీఆర్‌ను తిరిగి సిఎంగా చేయడంతో కథ సుఖాంతమయ్యింది. ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆడిన నాటకంలో ఇదో భాగం. అప్పుడే గవర్నర్ వ్యవస్థపై చర్చ మొదలయ్యింది. గవర్నర్ వ్యవస్థను ఎత్తేయాలన్న పట్టుదలను ఎన్టీఆర్ ప్రకటించారు. దాని కోసం గట్టిగానే పోరాడారు. అలాగే శాసనమండలి కూడా ఆరోవేలు అన్న అభిప్రాయంతో దానిని పెరికి వేసారు. మండలి కూడా రాజకీయ పునరావాసం కోసం పనికి వచ్చేదే తప్ప తప్ప మరోటికాదన్న అభిప్రాయంతో ఎన్టీఆర్ ఉండేవారు. అందుకే పట్టుబట్టి మండలిని రద్దు చేయించారు. కానీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాక మళ్లీ దానికి ప్రాణప్రతిష్ట జరిగింది. గవర్నర్ వ్యవస్థ, మండలులు కూడా రాజకీయ పునరావస కేంద్రాలుగా మాత్రమే పనికి వస్తాయన్నది ఎన్టీఆర్ అభిప్రాయం. ఆయన అభిప్రాయమే కాదు.. నిజంకూడా. గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థలు మనకు అసవరం లేని గుదిబండలు. వీటిని నిర్మూలించేలా చర్చించాలి. అలాగే ఎంపిటిసి,జడ్పిటిసిలు కూడా ఉత్త వేస్టు పదవులు. వీటినికూడా తొలగించుకోవాల్సిందే. వీటివల్ల ఖజానాలపై అదనపు భారం పడుతోంది. ఇక ప్రధానంగా గవర్నర్ వ్యవస్థ కేవలం కేంద్రానికి గూఢచర్యంగా మాత్రమే పనికి వస్తుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గవర్నర్‌ను, దానికి అనుబంధంగా పెద్ద అధికార వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఖాజానాపై తీవ్రప్రభావం పడుతోంది. ఇటీవల గవర్నర్ వ్యవస్థ ఎలా ఉన్నా కాంగ్రెస్ హయాంలో రాష్ట్రప్రభుత్వాలను వేటువేయడానికి బాగా ఉపయోగించుకునే వారు. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని కూలదోసింది మొదలు ఆయా రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా రాష్ట్రాలను కూల్చే పనులను కాంగ్రెస్ నిరంతరంగా కొనసాగించింది. అందులో మన ఎపిలో ఎన్టీఆర్ పదవీచ్యుతి ఒకటి. అలాగే ఎన్టీఆర్‌ను బాబు కూడా గవర్నర్ కృష్ణకాంత్‌ను మేనేజ్ చేసి పదవీచ్యుతి చేసారు. ఇలా ఈ వ్యవస్థను దుర్వినియోగం చేసిన ఘటనలు అనేకానేకం. ఇటీవలి కాలంలో బిజెపి హయాంలో కూడా గవర్నర్లు పుల్లలు పెట్టే పనిలో పడ్డారు. బెంగాల్, కేరళ, తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే మనదేశంలో గవర్నర్ వ్యవస్థకి ప్రభుత్వానికి మధ్య అంతరం ఎప్పటినుంచో వుంటోంది. రాజ్యాంగ బద్ధమయిన పదవిని రాజకీయాలకు వాడుకుంటున్నారని, ప్రభుత్వాలను సరిగా పనిచేయకుండా అడ్డుకుంటున్నారనే విమర్శలు ఏనాటినుంచో ఉన్నాయి. తాజాగా తెలంగాణ రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య దూరం బాగా పెరిగింది. గవర్నర్ తమిళిసై స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఢిల్లీ పర్యటన సందర్భంగా మళ్ళీ ఈ అంశం తెరమీదకు వచ్చిందనే చెప్పాలి. గతంలో ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో వివాదం తలెత్తింది. కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చే విషయంలో గవర్నర్ వ్యవహరించిన తీరుపై కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ తర్వాత గవర్నర్ తమిళిసై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌లా మారాయి. మహిళ అనే చిన్నచూపుతో అవమానాలకు గురిచేస్తున్నారంటూ గవర్నర్ తమిళిసై దేశరాజధాని ఢిల్లీ వేదికగా ఆవేదన వ్యక్తం చేసారు. తాను ముఖ్యమంత్రిని అన్నగా భావిస్తానని, కానీ ప్రభుత్వంలోని కొందరు తనను కనీసం మహిళగానైనా గౌరవించడం లేదని, గవర్నర్ వ్యవస్థకైనా గౌరవం ఇవ్వడం లేదన్నారు. తాను పాల్గొనే కార్యక్రమాల్లో ఎవరూ పాల్గొనడం



లేదన్నారు. కనీసం ప్రొటోకాల్ పాటించకుండా అవమానాలకు గురిచేశారని.. చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ తాను ఆ పని చేయడంలేదన్నారు. రాజ్ భవన్‌లో ఇటీవల తల్లి మరణిస్తే ప్రధాని సైతం తనను పరామర్శించారని, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం చూసేందుకు కూడా రాలేదన్నారు. కనీసం ఫోన్ చేసి కూడా పలకరించలేదని.. స్పెషల్ ఫ్లైట్ అడిగితే కూడా ఇవ్వలేదన్నారు. దూర ప్రయాణాలలో గవర్నర్ రోడ్డు మార్గంలో ప్రయాణించడం అరుదు. అయితే, సమ్మక్క సారక్క జాతరకు కూడా ఐదు గంటలు ప్రయాణం చేసి రోడ్డు మార్గంలో వెళ్లినట్లు చెప్పారు. తెలంగాణ వ్యవహారాలపై ప్రధానమంత్రి మోదీ, అమిత్ షా అసంతృప్తిగా ఉన్నారన్నారు. కరుణానిధి , జయలలిత, మమతా బెనర్జీ వంటి వారు గవర్నర్లతో విభేదించినా ప్రభుత్వ కార్యక్రమాలకు పిలిచేవారని ఆమె గుర్తు చేశారు. అంతే కాకుండా యాదగిరిగుట్ట పర్యటనలోనూ తనను అవమానించారని తెలిపారు. బహుశా ఇవన్నీ జరిగిన తరవాతనే తమిళసై నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీకి, కేంద్రహోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు అర్థం అవుతోంది. నిజానికి ఇక్కడ గవర్నర్ తన మానాన తను ఉండడంలేదన్న ఆరోపణలు టిఆర్ఎస్ వైపు నుంచి ఉన్నాయి. కావాలనే ఆరోపణలుచేస్తున్నారనే భావనలో ఉన్నారు. నిజానికి గవర్నర్ వ్యవస్థ మొత్తాన్ని పరిశీలిస్తే ..మన దేశానికి ఈ పదవి అవసరమా అన్న చర్చ ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తూ వచ్చారు. దీనిని ఎత్తేయాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. ప్రభుత్వంలో గవర్నర్ పాత్రపెద్దగా ఉండదు. అలాంటప్పుడు ఎందకనే వాదనా ఉంది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టడం, కేంద్రానికి అనుకూలంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించడం అనే విధంగా గవర్నర్ల వ్యవస్థ మారి పోయింది. మోదీకి వ్యతిరేకంగా కేసీఆర్ మాట్లాడుతున్నప్పటి నుంచి గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో రాజ్‌భవన్ చుట్టూ రాజకీయా లు తిరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగిపోయిందని గవర్నర్.. అమిత్ షాకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే ఈ విషయంలో గవర్నర్ ఫిర్యాదు చేయడం అవసరం లేదు. ఎందుకంటే కేంద్రహోంశాఖ ఇంటిలిజెన్స్ నివేదికను తెప్పించుకుంటుంది. గుజరాత్‌లోని ముంద్రా పోర్టు నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు డ్రగ్స్ సరఫరా అవుతుందన్న ఆరోపణలు వచ్చాయి. ఆఫ్ఘనిస్తాన్ నుంచి వస్తున్న డ్రగ్స్‌ను గుజరాత్ కేంద్రంగా దేశమంతా విస్తరిస్తున్నారని వార్తలు వచ్చాయి. నిజానికి కేంద్రం ఈ వ్యవస్థ కలిగి ఉన్నందున మళ్లీ గవర్నర్ నివేదిక ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇకపోతే గవర్నర్లను కూడా పార్టీ వారినే నియమిస్తున్నారు. బిజెపికి చెందిన వారే ఇప్పుడు గవర్నర్లుగా ఉన్నారు. కాంగ్రెస్ హయాంలో అలాగే జరిగింది. ఇప్పుడు తమిళసై కూడా తమిళనాడుకు చెందిన బిజెపి నాయకురాలే. దీనినిబట్టి ఇది కూడా పదవుల సర్దుబాటుకోసం చేసిన పదవిగానే చూడాలి. అందుకే గవర్నర్ల వ్యవస్థే సరికానే కాదు. ఈ వ్యవస్థ ఉత్సవ విగ్రహం లాంటిందని గుర్తించాలి. వీలయినంత త్వరగా గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే ప్రభుత్వ ఖజానాపై కొంతయినా భారం తప్పుతుంది. రాష్ట్రాలకు చికాకులు కూడా తప్పుతాయి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# ఔదార్యం

నందవరంలో చలమయ్య అనే కుండలవ్యాపారి ఉండేవాడు. అతను కుండలు తయారుచేసి, ఒంటిఎద్దుబండిలో తీసుకెళ్ళి చుట్టుపక్కల గ్రామాల్లో అమ్ముకునేవాడు.ఆడబ్బుతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఒకరోజు చలమయ్య రామాపురం వెళ్ళాడు. అక్కడ జనం బాగా తిరిగేచోట దారిపక్కనున్న ఖాళీస్థలంలో కుండలను బండిపైనుండి దింపాడు. వరుసగా పేర్చాడు. ఎద్దును దూరంగా ఒక చెట్టు నీడన కట్టేశాడు. బండిలో తెచ్చుకున్న మేత దాని ముందు వేశాడు. కుండలు కొనటానికి అవసరమున్న వారు వస్తున్నారు. కుండలను పరిశీలించి తీసుకెళ్తున్నారు. ఇంతలో రెండు కుక్కలు ఒకదానినొకటి తరుముకుంటూ, పోట్లాడుతూ వచ్చి పేర్చి ఉన్న కుండలపై పడ్డాయి. ఆ తాకిడికి చాలా కుండలు పగిలిపోయాయి. ఊహించని ఆసంఘటనకు చలమయ్య గుండె గుభేలుమంది.

ఆ కుక్కల్లో ఒకదాని మెడలో పట్టీ వేసిఉంది. ఆపట్టీ చూసి



అది ఎవరిదో పెంపుడుకుక్కని గ్రహించాడు..ఆ కుక్క ఎవరిదని అక్కడున్నవారిని అడిగాడు. ఆకుక్క జమీందారు రామచంద్రయ్యదని, అది ఎప్పుడూ గుమ్మందాటి బయటకురాదని, ఈరోజు పొరపాటున వీధిలోకి వచ్చిందని ఓవ్యక్తి చెప్పాడు.

చలమయ్య వారితో "నాకుటుంబపోషణకు ఆధారం ఈకుండలే. ఇవి పగిలిపోవడంవల్ల చాలా నష్టం వచ్చింది. జమీందారుగారిని నష్టపరిహారం అడగాలనుకుంటున్నాను. మీలో ఎవరైనా ఇద్దరు నావెంటవచ్చి జమీందారుగారి పెంపుడుకుక్కవల్ల కుండలు పగిలిపోవడం చూశామని సాక్ష్యం చెప్పగలరా?"అని అడిగాడు.

అందుకు ఏఒక్కరూ ముందుకు రాలేదు. ప్రాధేయపడినా ఫలితం లేకపోయింది. చేసేదేమీలేక చలమయ్య ఒక్కడే భయపడుతూ జమీందారు ఇంటికెళ్ళాడు. చలమయ్య వెళ్ళే సమయానికి రామచంద్రయ్య దూరపుబంధువుతో మాట్లాడుతున్నాడు.గుమ్మంలో చేతులు కట్టుకుని నిల్చున్న చలమయ్యను చూసి దగ్గరకు పిలిచాడు.

"ఎవరునువ్వు?ఏపనిమీదవచ్చావు?"అనిఅడిగాడు.

చలమయ్య భయపడుతూ తనను పరిచయం చేసుకున్నాడు. జరిగిన విషయం చెప్పాడు.

"ఎంతనష్టమొచ్చింది?"అన్నాడురామచంద్రయ్య.చెప్పాడుచలమయ్య.

రామచంద్రయ్య మారుమాట్లాడకుండా తన లెక్కలు చూసే మనిషిని పిలిచి డబ్బులిమ్మన్నాడు.ఇదంతా చూస్తున్న బంధువు"కుక్కమూగజీవి.దానికి మంచీచెడు తెలియదు. అది నష్టపరిచిందని చెబితే డబ్బులివ్వడమేంటి? కనీసం సాక్ష్యంకూడా అడగకుండా ఇవ్వడమేనా?"అన్నాడు.

జమీందారు రామచంద్రయ్య నవ్వి" కుక్క కనిపించడంలేదని వెదకడానికి పనివాడు బయటకెళ్ళాడు.కుక్క బజారునపడ్డ విషయం నిజమే! అతని జీవనాధారం కుండలు.అతనిపై ఆధారపడి కుటుంబం ఉంది.ఎద్దుకూడా ఉందంటున్నాడు. అవసరంలో ఉన్నవాళ్ళు వచ్చి అడిగితే దానం చేస్తుంటాను. అలాంటిది నష్టపోయానని ఒక పేద కష్టజీవి అడిగితే లేదని ఎందుకంటాను? భగవంతుడిచ్చిన భూమి,పశుసంపదపై అవసరానికి మించి ఆదాయం వస్తోంది. నాసంపాదనలో కొంతభాగం దానధర్మాలకు ఉపయోగిస్తుంటాను. అవసరానికి ఆదుకోవడంలో ఆనందముంది. సాయం చేయగల్గే శక్తి కల్గిఉండటం, ఆ అవకాశం రావడం మన అదృష్టం. తరతరాలకు సరిపడే సంపద వెంటగట్టుకపోతామా?" అన్నాడు రామచంద్రయ్య. ఆయన మంచి మనసుకు,ఆలోచనాతీరుకు ఆబంధువు,చలమయ్య చేతులెత్తి నమస్కరించారు.

డి.కె.చదువులబాబు, ప్రొద్దుటూరు
9440703716.

## అసమాన ప్రతిభాశాలి రాహుల్ సాంకృత్యాయన్

### ఏప్రిల్ 9... రాహుల్ సాంకృత్యాయన్ జన్మదినం

రాహుల్ సాంకృత్యాయన్ (1893 ఏప్రిల్ 9 %--% 1963 ఏప్రిల్ 14) అసమాన ప్రతిభాశాలి, ఆయన మేధస్సును కొలవడానికి ఏ కొలబద్ద సరి పోదంటే అతిశయోక్తి కాదేమో. కాలాలకు అతీతంగా యావత్ ప్రపంచ చరిత్రలోనే స్వయం కృషితో మహా పండితుడైన వ్యక్తి మరొకరు లేరని మేధావులు భావించడాన్ని బట్టి ఆయన ప్రతిభ తేట తెల్లం అవుతున్నది. ముప్పైకి పైగా భాషలు, వాటి యాసలు నేర్చుకుని అధికారికంగా చదువుకోక పోయినా విశ్వ విద్యాలయాల్లో బోధించే స్థాయికి ఎదగడాన్ని బట్టి ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది.

రాహుల్ సాంకృత్యాయన్ నిరంతర లోక సంచారిగా పేరొంది, 45 సంవత్సరాల పాటు యాత్రలలోనే గడిపారు. లోతైన తాత్విక చింతన కలిగిన సాంకృత్యాయన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి బౌద్ధ భిక్షువుగా మారి అనంతరం మార్క్సిస్ట్ సోషలిస్టుగా పరివర్తన చెందారు. సాంకృత్యాయన్ భారత జాతీయోద్యమంలో కూడా కృషి చేశారు. జాతీయోద్యమానికి అనుకూలంగా, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రచనలు, ప్రసంగాలు చేసినందుకు 3సంవత్సరాల కారాగార శిక్షను అనుభవించారు.

1940వ దశకం ప్రారంభంలో ఆయన పూర్తిగా భౌతికవాద భావాలను స్వీకరించి, కమ్యూనిస్ట్ పార్టీలో సభ్యునిగా చేరి, జీవితాంతం కమ్యూనిస్ట్‌గా ఉన్నారు. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షునిగా ఆయన అనేక రైతు పోరాటాలకు నాయకత్వం వహించారు. పురాతన బౌద్ధ గ్రంథాలను వెలికితీసి, వాటిని అనువాదం చేసి, ప్రపంచానికి తెలియపరచటంలో రాహుల్ అపారమైన కృషిని బౌద్ధులు ఎంతో విలువైనదిగా గుర్తించారు.

యునై టెడ్ ప్రావిన్సెస్ (యూపీ) రాష్ట్రంలోని అజామ్‌గఢ్ జిల్లాలో 1893 ఏప్రిల్ 9లో సనాతన ధర్మాన్ని పాటించే బ్రాహ్మణ కుటుంబంలో కేదార్‌నాథ్ పాండే జన్మించారు. బౌద్ధాన్ని స్వీకరించాక, తన పేరును రాహుల్ సాంకృత్యాయన్‌గా మార్చు కున్నారు. ప్రాథమిక విద్య ఉర్దూ మాధ్యమంలో చదివారు. తొమ్మిదేళ్లప్పుడే ప్రపంచం ఏమిటో చూడాలని ఇంట్లోంచి పారిపోయాడు సాంకృత్యాయన్. 8వ తరగతి తోనే అతని చదువు ఆగిపోయింది.

కాశీ విద్యాపీఠ్‌లో సంస్కృతం నేర్చుకున్నాడు. ఆర్యసమాజంలో చేరి హిందూమత వ్యాప్తికి కొన్నాళ్లు కృషి చేశాడు.

ఆయన నిత్యసంచారిగా వేలాది కిలోమీటర్లు కాలినడకన చుట్టివచ్చారు. మూడు బౌద్ధ



వేదాలనూ జీర్ణించుకుని త్రిపిటకాచార్య అయ్యారు. టిబెట్, శ్రీలంక, ఇరాన్, చైనా, అప్పటి సోవియట్ రష్యా... ఎక్కడ తిరిగితే అక్కడి భాష నేర్చుకున్నారు. అరబిక్, భోజ్‌పురి, ఫ్రెంచ్, హిందీ,
కన్నడం, మైథిలి, నేపాలీ, పాళీ, పర్షియన్, రష్యన్, రాజస్థానీ, సింహాలీస్, తమిళం, ఉర్దూ లాంటి భాషలు అవలీలగా ఆయన నేర్చుకుని పట్టు సాధించారు.

పదమూడో శతాబ్దంలో నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలను భక్తియార్ ఖిల్జీ ధ్వంసం చేసినప్పుడు బౌద్ధ భిక్షువులు పవిత్రమైన గ్రంథాలతో పారి పోయారనీ, ఆ విలువైన సంస్కృత పుస్తకాల్ని టిబెట్‌లోని ఆరామాల్లో భద్రపరిచి వుంచారనీ ప్రచారంలో ఉంది. అయితే, ఆరు వందల ఏళ్లుగా వాటిల్లో ఏముందో చూసినవారు లేరు. సాంకృత్యాయన్ వాటికోసం అన్వేషిస్తూ, దారి కూడా సరిగాలేని కొండల్లో నడుస్తూ, కాశ్మీర్, లడఖ్, కార్గిల్ మీదుగా టిబెట్ వెళ్లారు. అక్కడ పుస్తకాలైతే లభించాయిగానీ అవి సంస్కృతంలో లేవు. అన్నీ భోటి భాషలో ఉన్నాయి. రాహుల్ కంచర గాడిదల మీద వాటిని తరలించు కొచ్చారు. ఆ గ్రంథాలన్నీ పాట్నా మ్యూజియంలో ఉన్నాయిప్పుడు. మరో మూడుసార్లు టిబెట్ వెళ్లి, టిబెటన్ నేర్చుకుని, దాని వ్యాకరణ పుస్తకాలు రాశారు. టిబెటన్–హిందీ నిఘంటువు కూర్చారు. నాటి సోవియట్ యూనియన్‌లోని అనేక రిపబ్లిక్కులలో ఆయన విస్తృతంగా పర్యటించి, సంస్కృతం, పాళీ భాషలో లిఖించబడిన అనేక శాసనాలను, రాతి ఫలకాలనూ కనుగొన్నారు. భారతదేశంలోనూ, నేపాల్, హిమాలయ సానువులలోనూ, టిబెట్ లోనే కాకుండా ఆయన మంగోలియా, ఆఫ్ఘనిస్తాన్ ఆదిగా అనేక దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. తన యాత్రలో భాగంగా అరుదైన "కాన్జూర్, టాన్జూర్, గ్రంథాలను కొన్నాడు 130 వర్ణ చిత్రాలు 1600 కు పైగా వ్రాత ప్రతులు సేకరించారు. యాత్రికుడు యుఉవాన్ త్స్యాంగ్ తర్వాత ఇంత భారీగా సేకరించిన వారెవరు లేరని చరిత్ర కారుల అంచనా.

70 సంవత్సరాల వయస్సులో మరణించే సమయానికి, ఆయన దాదాపు 140 పుస్తకాలు రాశారు. జీవితంలో మొత్తం జ్ఞాపకశక్తిని కోల్పోయారు. వందలాది పుస్తకాలు కూడా కంఠోపాఠంగా కలిగిన మహా జ్ఞాని, విజ్ఞాన ఖని చివరి రోజుల్లో తన పేరేమిటో తనే చెప్పుకోలేని మతిమరుపు లోకి జారి పోయారు.1963 ఏప్రిల్ 14లో శ్రీలంకలో ఆచార్యుడుగా పనిచేస్తూ, ఆయన అంతిమ శ్వాస విడిచారు. ఆయన స్మృతి చిహ్నం డార్జిలింగ్ నగరంలో బౌద్ధమత పద్ధతిలో నిర్మించబడింది.

1958లో సాహిత్య అకాడమీ పురస్కారం, 1963లో పద్మభూషణ్ బిరుదులు ఆయనకు లభించాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## గవర్నర్‌తో విభేదాలు..రాజకీయ వ్యూహంలో భాగమేనా?

కేంద్రంతో అమితుమికి సిద్ధమయిన కెసిఆర్ ఎత్తుగడ కావాలనే గవర్నర్‌ను దూరం పెడుతున్న ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్8 : తమిళిసై ప్రోటోకాల్ రగడ విషయంలో కేంద్రం సీరియస్‌గా వుందని తెలుస్తోంది. దీనిపై వివరణ ఇవ్వాలని సీఎస్ సోమేష్ కుమార్‌ని కేంద్రం ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ వివాదం ఇంకా కొనసాగుతుందా లేక దీనికి కేంద్రం ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి. గవర్నర్ల వ్యవస్థపై సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అనవసరమన్న భావన వ్యక్తంచేశారు. ఇకపోతే కేంద్రంపై యుద్ధం ప్రకటించిన క్రమంలో సిఎం తన ఆగ్రహాన్ని ,అసహనాన్ని వివిధరూపాల్లో కొనసాగిస్తున్నారు. గగవర్నర్ తమిళసైని పక్కనపెట్టిన తీరుకూడా ఆయన వ్యూహంలో భాగంగానే చూడాలి. కావాలనే కొంతకాలంగా కార్యక్రమాలకుఆమెను దూరంపెడుతున్నారు. ఇక్కడ గవర్నర్‌ను మాత్రమే దూరం పెడుతున్నారు. తమిళసై పై ఆయనకు పెద్దగా వ్యతిరేకత లేదనే చెప్పాలి. ప్రశాంత్‌కిశోర్ వ్యూహంలో కూడా ఇదో భాగం. కేంద్రాన్ని ధాన్యం సేకరణలో దుమ్మెత్తి పోస్తున్న తరుణంలో గవర్నర్‌ను కూడా తన రాజకీయ వ్యూహంలో చిక్కుకునేలా చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయాలు అనూహ్యంగా ఉంటాయి. అవి రాజకీయపరమైనవి అయినా, పాలనాపరమైనవి అయినా అలాగే ఉంటాయి. ప్రగగతిభవన్ నిర్మాణం కావచ్చు... సచివాలయనిర్మాణం కావచ్చు,కాళేశ్వరం నిర్మాణం కావచ్చు.. ఆయన అనుకున్నదే తడవుగా చేపట్టారు. కరోనా వైరస్‌తో ప్రజలు బిక్కుబిక్కుమని గడుపుతుంటే సచివాలయాన్ని కూల్చివేయాలని నిర్ణయించడం కేసీఆర్‌కు మాత్రమే చెల్లింది. ప్రారంభంలో మినహాయించి సచివాలయం ముఖం కెసిఆర్ చూడలేదు. ఇప్పుడు అదే కేసీఆర్ అద్భుతమైన సచివాలయాన్ని కట్టేందుకు సంకల్పించారు. సామాన్య ప్రజలకు దర్శనం కూడా ఇవ్వకుండా ప్రగతి భవన్‌కే పరిమితమైన ఆయన తాను ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని బలంగా నమ్ముతున్నారు. అందుకే గవర్నర్‌ను సైతం దూరంగా పెట్టారనే అనుకోవాలి. తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు గమనిస్తే ఆయనలో అతి విశ్వాసం ఏర్పడింది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం లేకపోవడంతో కేసీఆర్÷–ను గట్టిగి నిలదీసే వారు లేరు. ఉన్నవాళ్లు నిలదీసినా లెక్కచేసే గుణం కెసిఆర్‌కు లేదు. ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు చేతులు కలిపే అవకాశం ఏమాత్రం లేనందున తన అధికారానికి ఢోకా లేదన్న ధీమాతో కెసిఆర్ ఉన్నట్టున్నారు. అయితే... రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను తనకు అనుకూలంగా మలచుకోవడానికి బీజేపీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. 2022 ప్రథమార్థంలో జమిలి ఎన్నికలు జరిగే పక్షంలో బీజేపీ తన దృష్టిని మరింత కేంద్రీకరించవచ్చు. బహుశా ఈ పరిణామాలను గమనించిన కేసీఆర్ ఆ పార్టీతో తలపడడానికి నిర్ణయించుకున్నారు. బిజెపి కూడా కెసిఆర్‌ను పెద్దగా పట్టించుకోవడం లేదు. కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడంలేదు. అందుకే కెసిఆర్ ఇప్పుడురాజకీయయుద్ధంమొదలు పెట్టారు. అంతేగాకుండాకేసీఆర్ నిర్ణయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో ఊహించడం కష్టం. ఎలాంటి ఎత్తుగడల నయినా పసిగట్టే నైపుణ్యం ఉన్న కేసీఆర్ బీజేపీ ఢిల్లీ పెద్దలతో స్నేహంగా ఉన్నట్టు నటిస్తూ వచ్చి.. ఇప్పుడునేరుగా యుద్ధం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పట్టించుకోకపోవడంతో తన మంత్రులతో తిట్టించడం మొదలుపెట్టారు. మంత్రివర్గ సమావేశాల్లో కూడా బీజేపీని విమర్శిస్తున్నారు. అదే సమయంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై తన వంతుపాత్ర పోషించడం మొదలుపెట్టారు. రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రులకు తెలియజేసిన తర్వాత అధికారులను పిలిపించుకునే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. అయితే, రాజకీయ కారణాలవల్ల గవర్నర్లు కొన్ని సందర్భాల్లో మౌనంగా మరికొన్ని సందర్భాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఏదేమైనా ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిని కాదని గవర్నర్ అధికారం చలాయించడాన్ని సహజంగానే హర్షించరు. మొత్తానికి గవర్నర్ తమిళిసై నిర్ణయంతో బీజేపీ–టీఆర్ఎస్ మధ్య ప్రత్యక్షపోరుకు తెరతీసినట్టయింది. బీజేపీ నాయకుల మాటలలో పదును పెరగగా, అధికార పార్టీవాళ్లు కూడా అదే స్థాయిలో ఎదురుదాడి మొదలుపెట్టారు.

## 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే

### సింగరేణి బోర్డు కీలక నిర్ణయం

సింగరేణి 561వ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. స్థానికులకే ఉద్యోగ అవకాశాలతో పాటు.. కొత్త ప్రాజెక్టులకు కూడా గ్రీన్ సిగ్నల్ లభించింది. సింగరేణి పరిధిలోని జిల్లాల వారికి శుభవార్త చెప్పారు సింగరేణి సీఎండీ ఎన్. శ్రీధర్.. ఇకపై సింగరేణిలో 95 శాతం ఉద్యోగాలు స్థానిక జిల్లాల వారికే ఇవ్వనున్నట్టు వెల్లడించారు.. సింగరేణిలో మరో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ప్లాంట్ డీపీఆర్‌కు ఆమోదం లభించిందని ప్రకటించిన ఆయన.. మందమర్రిలో 50 వేల టన్నుల సామర్థ్యం గల పేలుడు పదార్థాల ప్లాంటు ఏర్పాటుకు కూడా ఆమోదం వచ్చిందన్నారు.. ఇక, తెలంగాణ చేనేత సొసైటీ ద్వారా కార్మికులకు యూనిఫాంల కొనుగోలుకు అంగీకారం తెలిపామన్నారు.. సింగరేణి 561వ బోర్డు సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు



వెల్లడించారు సీఎండీ ఎన్.శ్రీధర్. మొత్తంగా 2%ఠ%600 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో సింగరేణి కొలీరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) సంస్థ ఏర్పాటు చేయాలనుకున్న 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ జనరేషన్ యూనిట్‌కు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టుకి డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. మంచిర్యాల జిల్లాలో జరిగిన 561వ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఎస్‌టీపీపీ 800 మెగావాట్ల డీపీఆర్‌కు ఆమోదం లభించింది. జైపూర్ మండలం పెగడపల్లిలో ప్రస్తుతం ఉన్న 1,200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ప్రాంగణంలో ఈ యూనిట్‌ను రూ. 6,790 కోట్ల అంచనా వ్యయంతో నెలకొల్పేందుకు ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్రం యొక్క పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడమే కాకుండా, ప్రస్తుత థర్మల్ ప్లాంట్ ప్రతి సంవత్సరం సుమారు రూ.500 కోట్ల లాభాన్ని ఆర్జిస్తున్నందున కొత్త యూనిట్ సంస్థ యొక్క ఆర్థిక స్థితిని మరింత స్థిరీకరిస్తుంది. ఇక, స్థానికులకు గరిష్ట ఉపాధి లభించేలా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా %ూజజూ% రిక్రూట్‌మెంట్‌లో స్థానిక రిజర్వేషన్‌ను కూడా బోర్డు ఆమోదించింది. నాలుగు పూర్వ జిల్లాల ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్ మరియు వరంగల్ స్థానికులకు సవరించిన రిజర్వేషన్ ప్రకారం.. అధికారులు మరియు కార్మికులు (ఇతర) వర్గాలకు వరుసగా 60 శాతం, 80 శాతం కోటా కాకుండా 95 శాతం స్థానికులకే ప్రయోజనం చేకూరనుంది. ఇక, %ూజజూ% ఉద్యోగాల్లో స్థానికులకు సవరించిన రిజర్వేషన్‌పై ఉత్తర్వులు త్వరలో జారీ చేయనున్నారు.. దీంతో పునర్వ్యవస్థీకరించబడిన 16 జిల్లాల స్థానికులకు ప్రయోజనం చేకూరబోతోంది.. ఎగ్జిక్యూటివ్ (ఆఫీసర్), %చీజఔూ% (జాతీయ బొగ్గు వేతన ఒప్పందం) ఉద్యోగాలలో 95 శాతం కోటా పొందుతారు. మిగతా 5 శాతం పోస్టులను ఓపెన్ కేటగిరీలో భర్తీ చేయనున్నారు. మరోవైపు, నామినేషన్ పద్ధతిలో తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (టీఎస్‌సీఓ) నుంచి యూనిఫాం కోసం ఫ్యాబ్రిక్ కొనుగోలుకు బోర్డు ఆమోదం తెలిపిందని కంపెనీ అధికారులు తెలిపారు. కంపెనీలోని గనులు మరియు ఇతర విభాగాలలో పనిచేసే ఉద్యోగులకు యూనిఫాం సరఫరా కోసం సుమారు రూ.2 కోట్ల విలువైన ఫ్యాబ్రిక్ కొనుగోలు చేయనున్నారు.. ఈ ఏడాది 70 మిలియన్ టన్నుల బొగ్గు తవ్వకాల లక్ష్యాన్ని చేరుకోవడానికి మైనింగ్ కార్యకలాపాలకు పేలుడు పదార్థాలను సజావుగా సరఫరా చేసేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో కలిసి మందమర్రిలో ఏడాదికి 50,000 టన్నుల సామర్థ్యంతో పేలుడు పదార్థాల యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. దీని కోసం మణుగూరు, రామగుండం ప్రాంతాల్లో పేలుడు పదార్థాల యూనిట్లను ఏడాదికి 50,000 టన్నుల నుంచి లక్ష టన్నులకు విస్తరించేందుకు బోర్డు ఇప్పటికే ఆమోదం తెలిపింది.

# బహుజన వాణి అభ్యుదయ గాయని తాళ్లపల్లి శ్రీవాణి

శ్రమజీవుల చెమట చుక్కలోంచి పుట్టింది పాట.
కష్టాన్ని మరచిపోజేసింది పాట. బహుజనుల గుండె చప్పుడు పాట.
అవగతానికి ఆది పాట. ప్రజల పక్షంగా ఉండి పాలకులను ఎదిరించింది పాట. ప్రజల్లో చైతన్యం బావుటా ఎగురవేసింది పాట. అణగారిన వర్గాలకు అయుధమైంది పాట. సమాజంలోని అసమానతలను ఎలుగెత్తి చాటింది పాట. అభ్యుదయం వైపు పరుగులు తీసింది. జీవితానికి గమ్యం చూపింది పాట. ఇలా పాటనే పంచ ప్రాణాలుగా చేసుకుని శ్రావ్యమైన గొంతుతో అలవోకగా అభ్యుదయం,జానపదం,సామాజిక చైతన్యగీతాలు ఆలపిస్తూ అందరి మన్నలను పొందుతున్న అభ్యుదయ గాయని తాళ్లపల్లి శ్రీవాణి. తాళ్లపల్లి అంజమ్మ , రామచంద్రయ్య దంపతులకు జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో శ్రీవాణి జన్మించారు. ఇంటర్ వరకు చదివారు.



బహుజనులు,తాడిత, పిడిత వర్గాల హక్కుల సాధన కోరకు తన కలాన్ని గళాన్ని విప్పి చైతన్య జ్వాలను నేటికి రగిలిస్తున్న బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న చెల్లెలు శ్రీవాణి. అన్న సోమన్న పాటలు స్ఫూర్తిగా నింపుకుని కళారంగంలో అడుగుపెట్టారు. చిరుప్రాయం నుండి పాటలు పాడటం అంటే ఎంతో ఇష్టం. మొదటిసారిగా
స్కూల్‌లో పాట పాడితే వచ్చిన ప్రశంసలు ఉత్సాహంగా ఉరకలెత్తి పాటలు బాగా పాడాలనే బలమైన బీజం పడటానికి అంకుర్పాణ. ఆడపిల్లలపై వివక్ష, సామాజిక దురాచారాల పట్ల గళంతో ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు.శ్రీవాణి అవే అస్త్రాలుగా మార్చుకున్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్, బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, అరుణోదయ విమలక్క పాటల ప్రభావం శ్రీవాణిలో స్పష్టంగా కనిపిస్తుంది.

ఓటంటే తెల్లకాగితం గాదు రా/ ఓటంటే అంటే కంప్యూటర్ బటన్ కాదురా/నిజాంరాజు వారసుడురా ఈ కెసిఆర్/నియంతలో కాశీంరాజిమిరా/
పుడమితల్లిరా పురుడు పోసే జన్మరా/ ఆడబ్రతుకు లోనా నేడు విలువ ఏది రా/అనే పాటలతో శ్రీవాణికి సమాజంలో పేరు గుర్తింపు వచ్చాయి. నేటికి గ్రామాల్లో ఉన్న దళితులు,అణగారిన వర్గాలు నిత్యం దోపిడికి గురవుతూనే ఉన్నారని ప్రగాఢంగా విశ్వసించిన శ్రీవాణి బహుజనుల హక్కుల కోసం పల్లె పల్లె తిరుగుతూ పల్లె పదాల జనపదాలతో చైతన్యాన్ని నింపుతున్నారు. తెలంగాణ ఉద్యమంలోను శ్రీవాణి గళం విప్పిన బలమైన పాటలు స్వరాష్ట్ర ఆకాంక్షకు నిలువెత్తు సాక్ష్యం. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సమతా స్ఫూర్తితో సమానత్వం, అంబేద్కర్ సిద్ధాంత సాధనలో తమ వంతు బాధ్యతగా కళాకారిణిగా చేస్తున్న కృషి ప్రశంసనీయం.
బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న బృందం లో గాయనిగా, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి,నేలపోగుల గ్రామ ఎం.పి.టి.సి, గాయకుడు గుగ్గిళ్ల నర్సయ్యతో కలిసి అనేక వేదికలపై ప్రదర్శనలిచ్చారు. తెలంగాణ రాష్ట్రమంతటా వేయికి పైగా ప్రదర్శనలు ఇచ్చిన గాయని శ్రీవాణి. బహుజన రాజ్య స్థాపన కోసం ఇటీవలే బి ఎస్ పి లో చేరిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి బహుజన జ్ఞాన యాత్రలో పాటలు పాడుతున్న గాయని శ్రీవాణి. ప్రస్తుతం జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ కళాకారుడు కవి, గాయకులు,రాగసుధ సాంస్కృతిక జానపద కళా సంస్థ, వ్యవస్థాపకులు గజవెల్లి ప్రతాప్ బృందంలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు. కళారంగంలో ఏపూరి సోమన్న, గుగ్గిళ్ల నర్సన్న, గట్టగళ్ళ సంజీవ, గజవెల్లి ప్రతాప్, గడ్డం జమదగ్ని,
అన్న వదిన సావిత్రి, శ్రీధర్ అక్క బావ శ్రీలత, ప్రభాకర్ ప్రోత్సాహం మరువలేనిదని శ్రీవాణి భావిస్తారు. పాట ప్రజల కోసమే ప్రజల అభివృద్ధి కోసమే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే అంటూ జీవం ఉన్నంత వరకు పాటలే పాడతానని దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతున్న శ్రీవాణి ఆశయం సఫలం కావాలని అశిద్దాం.

గుడికందుల కృష్ణ
ప్రజామంటలు రిపోర్టర్
జనగామ, 9440973305

## టెన్త్ పరీక్షలకు అరగంట పెంపు

హైదరాబాద్,ఏప్రిల్8: తెలంగాణలో పదో తరగతి పరీక్షా సమయం 30 నిమిషాలు పొడిగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. గత ఏడాది మాదిరిగానే పరీక్షా సమయం పొడిగించారు. 2 గంటల 45 నిమిషాలు ఉన్న పరీక్ష సమయాన్ని 3 గంటల 15 నిమిషాలకు పొడిగించినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. 5 లక్షలకుపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. 70 శాతం సిలబస్‌నే అమలు చేస్తున్నామన్నారు. ప్రశ్నపత్రంలో అధిక చాయిస్ ఇస్తున్నామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు.

## కేసీఆర్‌ను ఇంటికి పంపడానికి గవర్నర్ ఎవరు

**తమిళిసై వ్యాఖ్యలపై నాగేశ్వర్ ట్వీట్**

హైదరాబాద్,ఏప్రిల్8: తాను తలచుకుంటే ప్రభుత్వం పడిపోయేది.. బడ్జెట్ సమావేశాలకు అనుమతివ్వకుండా 15 రోజులు పెండింగ్‌లో పెడితే అసెంబ్లీ రద్దయ్యేది అని వ్యాఖ్యానించిన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ తీవ్రంగా తప్పుబట్టారు. గవర్నర్ వ్యాఖ్యలను ఖండిస్తూ నాగేశ్వర్ ట్వీట్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నుకున్నారని నాగేశ్వర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేసీఆర్‌ను ఇంటికి పంపడానికి గవర్నర్ ఎవరని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఎవరు పాలించాలనేది తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారు.. కేంద్ర ప్రభుత్వం కాదు అని నాగేశ్వర్ గవర్నర్‌కు చురకలంటించారు. ఈ ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు.

## వడ్ల సమస్యకు కారణమెవరో రైతులకు తెలుసు

**కేసీఆర్ సర్కారు తొండి చేస్తున్నట్లు గుర్తించిన రైతులు**
**కిసాన్ మోర్చా రైతు చైతన్య సదస్సులో ఈటల**

కరీంనగర్,ఏప్రిల్8: రాష్ట్రంలో వడ్ల సమస్యకు కారణమెవరో రైతులకు తెలుసని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేసీఆర్ సర్కారు తొండి చేస్తున్న విషయం వారికి అర్థమవుతోందని చెప్పారు. కరీంనగర్‌లో జరిగిన కిసాన్ మోర్చా రైతు చైతన్య సదస్సులో మాట్లాడిన ఈటల.. రైతులపై మమకారం లేని కేసీఆర్.. మోడీని విమర్శిస్తున్నాడని మండిపడ్డారు. సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పుడే రాష్ట్రమే ధాన్యం సేకరించే విధానం వచ్చిందని, కానీ ఇప్పుడు కేసీఆర్ పంజాబ్ విధానాన్ని అమలు చేయాలని బెదిరిస్తున్నాడని విమర్శించారు. ఎండాకాలంలో ముడి బియ్యం ఇస్తామని రాసిచ్చిన ఆయన.. ఇప్పుడు తొండి చేస్తున్నాడని ఈటల విమర్శించారు. ఆర్భాటంగా రైతు వేదికలు ప్రారంభించి వాటికి తాళాలు వేసిన ఘనత సీఎం కేసీఆర్ సొంతమని ఈటల రాజేందర్ సటైర్ వేశారు. రైతు వేదికల్లో పరిశోధనల మాట పక్కనబెడితే, రైతు సమావేశాలు కూడా జరగడం లేదని అన్నారు. కోట్లు ఖర్చు పెట్టినా తనను ఓడించలేకపోయిన కేసీఆర్?కు హుజూరాబాద్ ఎన్నికల తర్వాత భయం పట్టుకుందని అన్నారు. కేసీఆర్ ను ఓడించాలని ప్రజలు కంకణం కట్టుకున్నారన్న విషయం తెలిసే ఓటమి ఎరుగనని చెప్పుకునే కేసీఆర్.. ఇప్పుడు పీకేను పెట్టుకున్నడని చురకలంటించారు. పంట విధానాలపై కేసీఆర్‌కు విజన్ లేదన్న ఈటల రాజేందర్ విమర్శించారు. పుష్కలంగా నీరున్నా రైతులను పంట వేయనీయని పాపం కేసీఆర్‌దేనని అన్నారు.

### కోరుట్లలో చెందిన ముగ్గురు
## జనశక్తి పార్టీ సభ్యుల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

2013లో వేములవాడ సుద్దాల మధ్య జరిగిన కాల్పుల్లో హత్యకు గురైన సుద్దాల ప్రభాకర్ రావు హత్య కేసులో ప్రధాన నిందితుడు పొహునుక సురేందర్ అలియాస్ విశ్వనాథ్, ముంబైలో వెళ్లి సెటిల్ అయ్యాడని, ఇంతవరకు అరెస్టు కాలేదని ఇప్పుడు అరెస్టు చేశామని ఆమె తెలిపారు. .
నిందితుడి వద్ద నుంచి పోలీసులు 2 పిస్టల్స్ 2 రివాల్వర్ లను స్వాధీనం చేసుకున్నారని, 12 బోర్ తపంచాలు 299 వివిధ క్యాలిబర్ ప్రత్యక్ష మందుగుండు సా,మాగ్రి పాత జనశక్తి కి చెందిన, లొంగిపోయిన క్యాడర్ ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడవద్దని, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే వారిపై 90 చట్టం ప్రకారం మరింత కఠిన చర్యలు తీసుకొంటామని సింధూ శర్మ తెలిపారు. విలేఖరుల సమావేశంలో డిఎస్పి వంగ రవీందర్రెడ్డి సి ఐ రాజశేఖర రాజు ఎస్ ఐ లు సతీష్ కుమార్, శ్యామ్ రాజ్, సుధీర్ రావు, రజిత లు పాల్గొన్నారు

### తూనికలు కొలతల శాఖలో
## నకిలీ రశీదుల గోల

మొదటిపేజీ తరువాయి..

ఆయన సూచన మేరకు కరీంనగర్ అధికారులైన రవీందర్, లక్ష్మి అనే అధికారులు తమను టార్గెట్ చేసి, అవినీతి పరులుగా ముద్ర వేయాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.
కొన్ని సంవత్సరాలుగా తాము లైసెన్స్ హోల్డర్స్ గా లీగల్ మెట్రాలజీ శాఖలో పని చేస్తున్నామని, నాటి నుంచి సాఫీగా జరుగుతున్న వ్యవను భ్రష్టు పట్టించేందుకు, సమర్థవంతమైన అధికారులను, అవినీతి పరులుగా ముద్ర వేసి తప్పించేందుకు 200 వోచర్లను దాచిపెట్టి రవీందర్, లక్ష్మి అనే కరీంనగర్ అధికారులు, విమల్ బాబు అనే హైదరాబాద్ అధికారి సూచనల మేరకు సమస్యను సృష్టించి తమను వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.
జిల్లా అధికారి రవీందర్ నియామకం నిబంధనలకు విరుద్ధంగా, జరిగినట్లు ఒక రిటైర్డ్ అధికారి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి అక్రమ నియామకం నిజమేనని తేల్చారు. ఆ నియామకం కూడా విమల్ బాబు అనే అధికారి నిబంధనలకు విరుద్ధంగా చేసినట్టుగా తెలిసింది. వీటన్నింటిపైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవలసిందిగా తేదీ:-09.12.21న జీవో ఆర్టీ నెంబర్ 43 ద్వారా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వీటన్నింటికి కరీంనర్ కు చెందిన లైసెన్సేడ్ రిపేరర్లు కారణమని ఆగ్రహించిన విమల్ బాబు తన సామాజిక వర్గానికి చెందిన కరీంనగర్ టెక్నీకల్ అసిస్టెంట్ లక్ష్మి అనే ఉద్యోగిని ద్వారా రిపేరర్లపై తప్పుడు కేసులు పెట్టించి, తనకు అధికార పరిధి లేకున్నా కరీంనగర్ వచ్చి రిపేరర్లపైన ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని అక్రమ కేసులను బనాయించినట్లు, తెలిల్చారు. బాబు, రవీందర్ అనే అధికారుల అక్రమాలపై, రవీందర్ పొందిన అక్రమ పోస్టింగ్ పై, ఫెక్ డిగ్రీ సర్టిఫికేట్లపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకు కక్ష్య సాధింపులో భాగంగా తాము లక్షల రూపాయలను కాజేసినట్లు వక్రీకరించి చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. వీరందరూ అధికారులు ఒకే సామాజిక వర్గానికి సంబంధించి ఉండటంతో తమపై చేసిన ఫిర్యాదులు విత్ డ్రా చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని మధ్యవర్తులతో రవీందర్, లక్ష్మి లు చెప్పడం చూస్తుంటే ఎవరు. ఎవరిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారో అర్థం చేసుకోవాలని వారు కోరారు.

ఈ విషయాలన్నిటిని మంత్రి గంగులకు మొర పెట్టుకొగా,సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ కేసు విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లీగల్ మెట్రాలజీ హైదరాబాద్ ఉన్నతాధికారులను, కరీంనగర్ సీసీఎస్ పోలీసులను ఆదేశించారన్నారు. ఈసమావేశంలో షేఖ్ ఆరిఫ్, జైద్ బాబా, సమద్, ఖలీల్, సయిదోద్దీన్, సూర్యశేఖర్, జుబేర్, ఆయాజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

**విచారణ కొనసాగుతుంది - సిఐ వెంకటనర్సయ్య**

సీసీఎస్ సిఐ వెంకట నర్సయ్య మాట్లాడుతూ, నకిలీ రశీదులకు సంబంధించిన కేసులో విచారణ కొనసాగుతోందని, లైసెన్స్ రిపేరర్లు పూర్తి స్థాయిలో విచారణకు సహకరిస్తున్నారు. వోచర్ల ఆన్లైన్ ప్రక్రియ లో ఎటువంటి అక్రమాలు జరగలేదని, వోచర్ల గల్లంతులో లైసెన్స్ రిపేరర్ల పాత్ర కనిపించడం లేదని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామని, ఒకరిద్దరు లైసెన్స్ లేని వ్యక్తులు నకిలీ రశీదులు ఇచ్చినట్లు తెలుస్తోందని ఈ కేసును విచారిస్తున్న తెలిపారు.

### ఉక్రెయిన్‌పై రాకెట్ దాడులతో
# విరుచుకుపడుతోన్న రష్యా
## రైల్వే స్టేషన్‌పై రాకెట్ దాడి
### 30 మంది మృతి.. 100 మందికి పైగా గాయాలు



క్రామాటోర్స్క్,ఏప్రిల్8: ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ నుంచి బహిష్కరించినప్పటికి రష్యా దూకుడు తగ్గడం లేదు. ఉక్రెయిన్‌పై మళ్లీ రాకెట్ దాడులతో విరుచుకుపడుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 44వ రోజుకు చేరుకుంది. కానీ అది ముగిసే సూచనలు కనిపించడం లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ముమ్మరం చేసింది. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రామాటోర్స్క్‌లోని రైల్వే స్టేషన్‌పై రష్యా శుక్రవారం రాకెట్‌తో దాడి చేసింది. ఈ ప్రమాదంలో కనీసం 30 మంది మరణించినట్లు సమాచారం. 100 మందికి పైగా గాయపడ్డారు. ఉక్రెయిన్ రైల్వే చీఫ్ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్‌కు చేరుకున్న పౌరులను ఖాళీ చేయడానికి ఉపయోగించే రైల్వే స్టేషన్‌పై రాకెట్ దాడిలో 30 మందికి పైగా మరణించారు. డోనెట్స్క్ ప్రాంత గవర్నర్ మాట్లాడుతూ.. 'రాకెట్ దాడి సమయంలో వేలాది మంది పౌరులు రైల్వే స్టేషన్‌లో ఉన్నారు. బయలుదేరడానికి వేచి ఉన్నారు.' రష్యా దళాల దాడుల తర్వాత అనేక ఉక్రెయిన్ నగరాల్లో భవనాలు, రోడ్లు, రవాణా వ్యాస్థ పూర్తి స్థాయిలో ధ్వంసమయ్యాయి. సాధారణ పౌరుల మరణాల కేసులు కూడా నిరంతరం పెరుగుతున్నాయి. ఉక్రెయిన్‌లో సామాన్య పౌరులపై జరుగుతున్న దాడులపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉత్తర ఉక్రెయిన్ నుంచి రష్యా సైన్యం పూర్తిగా ఉపసంహరించుకుంది. అదే సమయంలో, ఉత్తర ఉక్రెయిన్ నుండి బెలారస్, రష్యా వైపు రష్యా సైన్యం పూర్తిగా ఉపసంహరించుకున్నట్లు %ఖఖ% రక్షణ మంత్రిత్వ శాఖ తన కొత్త నవీకరణలో ప్రకటించింది. వీటిలో, డోనెట్స్క్ , లుహాన్స్క్ వేర్పాటువాద ప్రాంతాలను కలిగి ఉన్న డాన్‌బాస్‌లో పోరాడటానికి దళాలు తూర్పు ఉక్రెయిన్‌కు బదిలీ చేశారు. ఈ బలగాలలో చాలా వరకు తూర్పున మోహరించడానికి ముందుగా సిద్ధం కావాల్సి ఉంది. ఉక్రెయిన్‌లోని తూర్పు, దక్షిణ నగరాల్లో రష్యన్ సైన్యం దాడులు చేస్తోంది. రష్యా దళాలు మాస్కో ఆధీనంలో ఉన్న వ్యూహాత్మకంగా ముఖ్యమైన ఇజియం నగరం నుండి దక్షిణం వైపుకు పురోగమించాయి. ఉత్తరాన కైవ్ చుట్టుపక్కల ప్రాంతం నుంచి తన బలగాలను ఉపసంహరించుకున్న తర్వాత రష్యా ఇప్పుడు తూర్పు ఉక్రెయిన్‌ను ఆక్రమించాలనుకుంటోందని ఓ ఇంటర్నేషనల్ న్యూస్ ఏజెన్సీ ఒక నివేదికలో పేర్కొంది. మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర.. పుతిన్ సేనలకు భారీ నష్టాలను తెచ్చిపెట్టింది. ఇదే విషయాన్ని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ అంగీకరించారు.తమ సైనికుల మరణాలపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'మా దళాలను గణనీయంగా నష్టపోయాం. ఇది మాకు భారీ విషాదం' అంటూ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌ను నిస్సైనికీకరణ చేయడం , అక్కడి నాజీ తత్వాన్ని పారదోలడమే తమ లక్ష్యమంటూ ఫిబ్రవరి 24న రష్యా సైనిక చర్యను ప్రారంభించింది. అప్పటినుంచి ఉక్రెయిన్‌పై బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో అంతులేని విషాదాలు వెలుగుచూస్తున్నాయి. ఎంతోమంది ప్రజలు తమ సొంత ప్రాంతాలను వదిలి, వలస బాటపట్టారు. అయినా సరే, ఉక్రెయిన్ రష్యాను గట్టిగా ప్రతిఘటిస్తోంది. ఈ స్థాయి ప్రతిఘటనను ఊహించని రష్యా భారీ స్థాయిలో సైన్యాన్ని కోల్పోతోంది. ఇప్పటివరకూ ఆ సంఖ్య సుమారు 18 వేల వరకూ ఉండొచ్చని ఉక్రెయిన్ చెప్పగా.. రష్యా చెప్తోన్న సంఖ్య అందుకు ఎన్నో రెట్లు తక్కువగా ఉంది. అయితే భారీ విషాదం అంటూ పుతిన్ ప్రభుత్వం నుంచి వచ్చిన తాజా స్పందన వాస్తవ పరిస్థితిని కళ్లకు కడుతోంది.

# ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంక

### ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఆగ్రహావేశాలతో రోడ్లెక్కిన జనం

కొలంబో,ఏప్రిల్8: శ్రీలంకలో కొనసాగుతోన్న ఆర్థిక సంక్షోభం రోజురోజుకీ మరింతగా ముదురుతోంది. ఆర్థిక, ఆహార, ఆరోగ్యం, ద్రవ్యోల్బణం ), ఇంధన కొరత, కరెంటు కోతలు, విదేశీ మారక నిల్వలు అడుగంటడంతో పాటు అనేక సమస్యలు లంకను ఒక్కసారిగా చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరోనాతో పాటు లంక ప్రభుత్వాలు చైనా విషయంలో చేసిన అనేక తప్పులు ఇప్పుడు ఆ దేశానికి శాపాలుగా మారాయి. ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ జనం రోడ్లెక్కి ఆగ్రహావేశాలు వెల్లగక్కడంతో పలుచోట్ల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. విదేశీ మారక నిల్వల కొరత శ్రీలంకను కకావికలం చేస్తోంది. ఇంధన కోనుగోళ్ల కోసం ద్వీపదేశానికి భారత్ యుఎస్డీ 500 మిలియన్ల క్రెడిట్ ఇప్పటికే అందించింది. ప్రస్తుతం శ్రీలంకలోని డీజిల్ నిల్వలు నెలాఖరు వరకు సరిపోతాయి. ఏప్రిల్ తరువాత ఇంధన నిల్వలు అడుగంటడంతో ఆ దేశ పరిస్థితి మరింత దిగజారనుంది. 1948 నుంచి స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచి శ్రీలంక అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సుదీర్ఘ విద్యుత్ కోతలు, ఆకాశాన్ని అంటిన వంట గ్యాస్, ఆహారం, ఇతర ప్రాథమిక వస్తువుల కొరతపై ప్రజలు వారాలుగా నిరసనలు చేస్తున్నారు. ప్రజల ఆగ్రహం దాదాపు క్యాబినెట్ మంత్రులందరినీ రాజీనామాల వైపు నడిపించింది. ప్రెసిడెంట్ గోటబయ రాజపక్స ప్రభుత్వం నుంచి అనేక మంది శాసనసభ్యులు వైదొలిగారు. లంకలో డీజిల్ ను ప్రజా రవాణా, థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి విస్తృతంగా ఉపయోగిస్తారు. డీజిల్ కొరత కారణంగా కొన్ని థర్మల్ పవర్ ప్లాంట్లు మూసివేయడం వల్ల ఇప్పటికే రోజుకు 10 గంటలకు పైగా విద్యుత్ కోతలు సర్వసాధారణమయ్యాయి. దిగుమతులకు చెల్లించేందుకు డబ్బులేక అక్కడి ఏకైక రిఫైనరీ ఇప్పటికే రెండు సార్లు మూతపడింది. ఫారెక్స్ సంబంధిత ఆర్థిక సంక్షోభం కారణంగా ద్వీప దేశంలో కీలక ఔషధాల కొరత గురించి ఇప్పటికే శ్రీలంక మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజపక్సేను హెచ్చరించారు. గత 24 గంటల్లో 36,000 మెట్రిక్ టన్నుల పెట్రోల్, 40,000 మెట్రిక్ టన్నుల డీజిల్ భారత్ క్రెడిట్



రూపంలో శ్రీలంకకు డెలివరీ చేసింది. భారతదేశ సహాయం కింద వివిధ రకాల ఇంధనాల మొత్తం సరఫరా ఇప్పుడు 2,70,000 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువకు చేరిందని కొలంబోలోని భారత హైకమిషన్ ట్వీట్ చేసింది. గత వారం 500 మిలియన్ డాలర్ల క్రెడిట్ లైన్ ద్వారా భారత సహాయం కింద 40,000 %మీ% డీజిల్‌ను శ్రీలంక ఇంధన మంత్రి గామిని లోకుగేకి భారత హైకమిషనర్ అందజేశారు. అనేక విధాలుగా శ్రీలంకకు భారత్ సహాయం చేస్తున్నప్పటికీ అవి అక్కడి పరిస్థితులను పూర్తిగా చక్కదిద్దేందుతు సరిపోవటం లేదని తెలుస్తోంది.

# మరోసారి ఆర్టీసీ బాదుడు

**బస్ ఛార్జీలను భారీగా పెంచిన తెలంగాణ ఆర్టీసీ**
**10 రోజుల్లోనే రెండుసార్లు పెంపు**
**డీజిల్ సెస్ పేరుతో ప్రజలపై భారం**
**పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ సర్వీసులకు రూ.2 పెంపు**
**ఎక్స్‌ప్రెస్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీకి రూ.5 వడ్డింపు**
**నేటి నుంచి అమలులోకి రానున్న ధరలు**



ప్రయాణికుల వీపు మోత మోగించింది తెలంగాణ ఆర్టీసీ. బస్సు ఛార్జీలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఛార్జీల పెంపుదలలో తెలంగాణ ఆర్టీసీ దూసుకుపోతోంది. ప్రగతి రథ చక్రాలకు బ్రేకులు లేకుండా పరుగులు పెడుతోంది. బస్సు ఛార్జీలను పెంచిన 10 రోజుల్లోనే మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. డీజిల్ సెస్ పేరుతో బస్సు ఛార్జీలను పెంచింది. పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ సర్వీసులకు రూ.2 పెంచింది. ఎక్స్‌ప్రెస్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీకి రూ.5 పెంచుతూ నిర్ణయం తీసుకుంది. బస్సు సర్వీసులో కనీస ధర రూ.10గా పెంచారు. పెరిగిన ధరలు రేపటి నుంచి అమలులోకి రానున్నాయి. పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో కనీస ఛార్జీ రూ.10 కొనసాగనుంది. చమురు ధరలు పెరగడంతో డీజిల్ సెస్ అమలుకు ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ప్రజలు సహకరించాలని ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ సజ్జనార్ కోరారు. ఆర్టీసీలో ప్రతి రోజు 6 లక్షల లీలర్ల డీజిల్‌ను వినియోగిస్తున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం పేర్కొంది. ఇటీవల కాలంలో చమురు ధరలు అమాంతంగా పెరగడంతో డీజిల్ సెస్ అమలు చేయాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. 2021 డిసెంబరులో రూ.85 ఉన్న డీజిల్ ధర.. ప్రస్తుతం రూ.118 కి ఎగబాకడం.. ఒక్కసారిగా రూ.35 పెరిగిపోవడంతో డీజిల్ సెస్ పెంచాల్సి వచ్చిందని యాజమాన్యం వివరించింది.ఇదిలావుంటే.. ప్యాసింజర్ సెస్ పేరుతో ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో రూ.5 చొప్పున, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ బస్సుల్లో రూ.10 వరకు టికెట్ రేట్లను(%ఱఅఽఎవ జూతీఅఎవం%) పెంచిన సంగతి తెలిసిందే. అకస్మాత్తుగా ఛార్జీలు పెంచడంపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వస్తువుల ధరలు పెంచేస్తే సామాన్యులు ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇటీవలే రౌండప్ విధానాన్ని తీసుకొచ్చిన ఆర్టీసీ.. పల్లెవెలుగు బస్సు టికెట్ ధరల్లో దాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. చిల్లర సమస్య కారణంగా టికెట్ రేట్లను రౌండప్ చేసింది.మరోవైపు.. హైదరాబాద్ సిటీ బస్సుల్లో బస్‌పాస్ ఛార్జీలను పెంచుతూ గతంలో నిర్ణయం తీసుకుంది. ఈ ధరలు ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. జనరల్ బస్ టికెట్ పాసుల కేటగిరిలో ఆర్డినరీ పాస్ చార్జీ రూ.950 నుంచి రూ.1150కి, మెట్రో ఎక్స్‌ప్రెస్ రూ.1,070 నుంచి రూ.1,300కు, మెట్రో డీలక్స్ రూ.1,185 నుంచి రూ.1,450కి, మెట్రో లగ్జరీ రూ.2 వేల నుంచి రూ.2,400కు, మెట్రో ఎక్స్‌ప్రెస్ రూ.450 నుంచి రూ.550కి, మెట్రో డీలక్స్ రూ.575 నుంచి రూ.700కు, ఎంఎంటీఎస్-ఆర్టీసీ కోంబో టికెట్ ఛార్జీ రూ.1,090 నుంచి రూ.1,350కి పెరిగింది.

**ప్రత్యామ్నాయం లేకే.. డీజిల్ సెస్‌ను విధిస్తున్నాం: ఆర్టీసీ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి**

పెరుగుతున్న డీజిల్ ధరల కారణంగానే తాము డీజిల్ సెస్‌ను విధిస్తున్నామని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం పేర్కొంది. ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేకే.. డీజిల్ సెస్‌ను విధిస్తున్నామని, ప్రజలందరూ దీనిని అర్థం చేసుకొని, యథావిధిగా సంస్థకు సహకరించాలని ఆర్టీసీ యాజమాన్యం కోరింది. ఆర్టీసీ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎండీ వీసీ సజ్జనార్ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. తాజాగా.. డీజిల్ సెస్ పేరుతో ఆర్టీసీ టిక్కెట్ల రేట్లను పెంచింది. పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో టిక్కెట్ ఛార్జీ 2 రూపాయలకు పెంచారు. ఇక.. సిటీ మెట్రో, మెట్రో డీలక్స్, ఏసీ బస్సుల్లో 5 రూపాయలకు పెంచారు. మరోవైపు అన్ని బస్సు సర్వీసుల్లో కనీస ధర 10 రూపాయలుగా నిర్ణయించారు. శనివారం నుంచే ఈ ధరలు అమలు కానున్నాయి. పెరుగుతున్న డీజిల్ ధరలు సంస్థ ఆర్థిక లావాదేవీలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని, అందుకే ప్రయాణికులపై డీజిల్ సెస్‌ను విధిస్తున్నామని సంస్థ పేర్కొంది.

### సీఎం జిల్లాలో హరితహారానికి
## రక్షణ కరువు..

మొదటిపేజీ తరువాయి..

ట్రాక్టర్లో వేసుకొని తన ఇంటి వద్ద కి తీసుకెళ్లాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బంగారు తెలంగాణకు హరితహారం మొక్కలకు రక్షణ కరువైందని, పట్టించుకునే అధికారి కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గ్రామంలోని ప్రజలు ఈ సంఘటనపై తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ సంఘటనతో స్థానిక బంజేరుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీలత, తిరుమల్ రెడ్డి ,ఇన్నారెడ్డి కి మార్చి 29 వ తేదీన మొదటి నోటీసు జారీ చేశారు. స్థానికంగా నరికిన చెట్లకు గానే ప్రతి ఒక్క చెట్టు కి మూడువేల రూపాయలు జరిమానా విధించారు. అధికారుల అండదండల వల్లే ఈ విధంగా తన ఇష్టం వచ్చినట్లు చెట్లను నరుక్కుంటూ కాల్చుకుంటూ పోతున్నాడని, మొదటి నోటీసు ఇచ్చి, జరిమానా విధించిన ఇప్పటి వరకు అతని నుండి ఎలాంటి సమాధానం లేకపోవడం తో నేనే రాజు నేనే మంత్రి అనే విధానంతో ఇలాంటి పనులు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు,ఇలాంటి చర్యలు ఇకముందు జరగకుండా జిల్లా కలెక్టర్,ప్రత్యేక చొరవ తీసుకొని హరితహారం చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కొత్తపల్లి మండలం రైతులు ఇంటింటిపై నల్లజెండాలు ఎగరవేసి నిరసన



**కొత్తపల్లి, ఏప్రిల్ 08 (ప్రజామంటలు) :** కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ కొత్తపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు తమ తమ ఇళ్ల పై నల్లజెండాలు కట్టుకొని యాసంగి లో కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయాలని వారి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి వరి ధాన్యం కొనుగోలు చేసేంత వరకు ఈ నిరసనలు ఆగవని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్ జడ్పి కోఆప్షన్ సభ్యులు సాబీర్ సర్పంచ్ వెల్దండ షర్మిల ప్రకాష్ ఎంపిటిసిలు దావా కమల మనోహర్ మంద రమేష్ ఉప సర్పంచ్ తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు పెరిక శ్రీనివాస్ బోనాల శంకర్ రెడ్డ వేణి మధు దుర్గం శ్రీహరి దూలం సుధాకర్ రైతులు పాల్గొన్నారు.



కొండగట్టు ఆంజనేయ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల లోని ధరూర్ క్యాంపులో గల కోదండ రామాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జగిత్యాల కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన కొండగట్టు ఆంజనేయ ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షులు పొల్సాని సుగుణాకర్ రావు బృందం



కరీంనగర్ నగర పాలకసంస్థ ఒక కోటి 70 లక్షల తో నూతనంగా కొనుగోలు చేసిన స్వీపింగ్ యంత్రాలను ప్రారంభించిన మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరి శంకర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గరిమ అగర్వాల్ మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్



తెలంగాణలో రైతులు పండించిన యాసంగి ధాన్యంను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ మేయర్ యాదగిరి సునిల్ రావు క్యాంపు కార్యాలయంలో నల్లా జెండాను ఎగరవేసి నిరసన వ్యక్తం చేశారు.

# ఇంటర్ పరీక్షలకు అందరూ హాజరు కావాలి

## - ఏకేవీఆర్ ప్రిన్సిపాల్ ప్రతాపరెడ్డి



భీమదేవరపల్లి ఏప్రిల్ 08 (ప్రజామంటలు) : బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నిర్వహించే ఇంటర్ మొదటి సం. జనరల్ మరియు ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్ధులకు వార్షిక పరీక్షలలో భాగంగా ఏప్రిల్ 11 న, ఎథిక్స్ మరియు హ్యూమన్ వాల్యూస్ మరియు 12 న, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించబడునని ఏకేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాపరెడ్డి, ఇంచార్జ్ భూపతి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉ. 10 గం.ల నుండి మ.1:00 వరకు నిర్వహించబడునని పేర్కొన్నారు. కావున విద్యార్థులందరూ తప్పని సరిగా హాజరు కావాలని తెలిపారు. ఈ పరీక్షలకు హాజరు కానివారు ఫెయిల్ గా పరిగణించ బడుతారని తెలిపారు.

# ఎమ్మెల్యేకు సీత రాముల కళ్యాణ ఆహ్వానం

జగిత్యాల ఏప్రిల్ 8(ప్రజా మంటలు) : జగిత్యాల పట్టణ బ్రాహ్మణ వాడ రామాలయం, విద్యానగర్ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కాశెట్టి తిరుపతి,పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి శరత్ రావు,డైరెక్టర్లు ముప్పాల శ్రీనివాసరావు, భారతపు లింగారెడ్డి, భూక్య గోపాల్,ఐలేని రాజేశ్వర్ రెడ్డి, బొలుసాని పద్మావతి, ఉమాకాంత్ శర్మ, శంకర్, కచ్చు రాజమల్లు, విజయ, అంజలి, శారద, ఉమా భారతి,అర్చకులు గోపాల్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వాల్మీకి ఆవాసానికి రూ.50 వేల విలువైన నిత్యవసర వస్తువుల పంపిణీ



జగిత్యాల ఏప్రిల్08 (ప్రజామంటల) : సేవాభారతి ఆధ్వర్యంలో ధరూర్ క్యాంప్ లో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంకు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్ దంపతులు రూ.50 వేల విలువైన నిత్యావసర వస్తువులను అందజేశారు. విదేశాల్లో ఉంటున్న గట్టు సతీష్ శ్రీలత దంపతుల మనుమరాలు కియారా పుట్టిన రోజును పురస్కరించుకొని ఆవాస విద్యార్థులకు అవసరమైన పరుపులు, బకెట్లు, మగ్గులు, ఇతర నిత్యావసర వస్తువులు సుమారు రు.50 వేల విలువైనవి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలకు పైగా ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఆసరాగా నిలిచి వారిని ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్న వాల్మీకి ఆవాసానికి దాతలు చేయూతను అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి కియారా కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, బోగ వెంకటేశ్వర్ల , మాదాడి షుధాకర్ రావు వాసవి మహిళా సంఘ సభ్యులు, ఆవాస కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనాల్సిందే ఇంటింటా నల్లజెండాలతో నిరసన..



తరిగొప్పుల ఏప్రిల్8 (ప్రజామంటలు): మండలంలోని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం ప్రతి ఇంటి పై నల్ల జెండా ఎగరేసి కేంద్రం ప్రభుత్వంపై నిరసన తెలిపారు. పోరాటాల పురిటిగడ్ అని కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటాలు, ఉద్యమాల ద్వారా తెలంగాణ ప్రాంత అస్తిత్వాన్ని, హక్కులను కాపాడుకుంటాం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణపట్ల వివక్షతను చూపుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన ఏ ఒక్క హామీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో 24 గంటలపాటు నిరంతర విద్యుత్, పెట్టుబడి సాయం కింద రైతుబంధు ఏదైనా అపాయం జరిగి రైతు మరణిస్తే రూ.5 లక్షల బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇలాంటి పథకాలు అమలు కావడం లేదన్నారు. తెలంగాణలో తాము అధికారంలో లేనన్న అక్కసుతో ఈ ప్రాంత రైతాంగాన్ని ప్రజలను కేంద్ర ప్రభుత్వం విధించేలా చట్టాలు చేస్తుందన్నారు. ధాన్యం కొనాల్సిన కేంద్రం తెలంగాణ పట్ల వివక్షతను చూపుతుందని మండిపడ్డారు. మోడీ సర్కార్ ఇప్పటికే పెట్రోల్ డీజిల్ పప్పు దినుసులు వంటగ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్యులపై పెనుభారం వేసిందన్నారు. పంజాబ్, ఉత్తర ప్రదేశ్, గోవా వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెట్రోల్ డిజిల్ అదుపులో పెట్టిన కేంద్రం ఎన్నికలు పూర్తవగానే ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, బీజేపీ ద్వంద్వ వైఖరిని యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పంజాబ్ తరహాలో రైతులు పండించిన రెండు వరి పంటలను కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంకం రాజారాం, చెన్నూరి సంజీవులు, కర్రె వెంకట్ నర్సు, మామిడాల రామానుజం, ప్రసాద్, శ్రీనివాస్, కర్ణాకర్ పాల్గొన్నారు.

# గిరిజన సమాఖ్య దీక్షకు ఎమ్మెల్సీ జీవన్ సంఘీబావం



జగిత్యాల ఏప్రిల్ 8(ప్రజా మంటలు ) తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 6 శాతం నుండి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక తహసిల్ చౌరస్తాలో దీక్ష చేస్తున్న శిబిరానికి విచ్చేసి దీక్ష చేస్తున్న వారికి తన సంగిభావం తెలిపిన అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి . మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులకు 6 శాతం ఉన్న రిజర్వేషన్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల జనాభా పెరిగిన ప్రాతిపదికన ఇప్పుడు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం న్యాయబద్దం..గిరిజనుల రిజర్వేషన్ పెంచడం అనేది రాష్ట్రానికి చెందిన అంశమని,కేంద్రానికి సంబంధం లేదని,కానీ తెలంగాణ ప్రభుత్వం ఇది జాతియ అంశంగా పేర్కొంటూ గిరిజనుల హక్కులను కాలరాస్తుందని,గిరిజనులను మరోసారి మోసం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతం పెంచి మీ నిజాయితీని నిరూపించుకోండి.లేని పక్షంలో కాంగ్రెస్ పక్షాన రాష్ట్రంలో ఉన్న గిరిజనులను ఏకాకృతం చేసి నేనే ముందువుండి గిరిజనుల హక్కుల కోసం ఉద్యమిస్తామని పట్టభద్రుల జీవన్ రెడ్డి గారు పేర్కొన్నారు.

# డ్యూటీలు బహిష్కరించి కాంట్రాక్ట్ సిబ్బంది ఆందోళన

**3 నెలలుగా జీతాలు లేక కష్టాలు**

**గాంధీ మెయిన్ బిల్డింగ్ ఎదుట బైఠాయింపు**



సికింద్రాబాద్, ఏప్రిల్ 08 ( ప్రజామంటలు ): గాంధీ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ కాంట్రాక్ట్ సిబ్బంది శుక్రవారం ఆందోళన నిర్వహించారు. గత మూడు నెలలుగా తమకు జీతాలు రావడం లేదని వారు గాంధీ మెయిన్ బిల్డింగ్ ఎదుట బైఠాయించి, నినాదాలు చేశారు. సమాన పనికి..సమాన వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వకపోగా, కనీసం జీతాలు కూడ ఇవ్వడం లేదని వారు వాపోయారు. మూడు నెలల నుంచి జీతాలు లేక ఇంటి అద్దెలు, పిల్లల బడిఫీజులు, తినడానికి నానా ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు. సిబ్బంది సమ్మె వలన పేషంట్లు ఇబ్బంది పడుతున్నారని, సాయంత్రంలోగా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని నోడల్ అధికారి డా.ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన హామీతో సిబ్బంది ఆందోళన విరమించి, డ్యూటీలకు వెళ్ళిపోయారు.

## తెలంగాణ రైతాంగం పండించిన యాసంగి వరిధాన్యం కేంద్రం సేకరించాలని, మేం సూచించిన విదంగానే పంట పండించాలనే కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా టీఆర్ఎస్ అధ్యక్షులు సీఎం కేసీఆర్ గారు, పిలుపు మేరకు

**రైతులకు సంఘీభావంగా నల్ల జెండా ఎగురవేసి... కేంద్ర దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది.**



చిల్పూర్ ఏప్రిల్ 8 (ప్రజామంటలు): మండలంలోని చిన్నపెండ్యాల, లింగంపల్లి, రాజవరం గ్రామంలో ప్రతి ఇంటిపై నల్ల జెండాలు ఎగురవేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను, జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రతీ రైతు ఇంటిమీద నల్లజెండా ఎగరేసాం. కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విరమించుకొని బేషరతుగా తెలంగాణ రైతాంగం పండించిన పంటను కొంటామనే వరకూ నల్లజెండా ఎగురుతూనే ఉంటుందని, బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఇప్పటికైనా కేంద్రం వైపు ఉండడం మానుకొని ఓటేసి గెలిపించిన తెలంగాణ ప్రజల పక్షాన పోరాడాలని కోరారు..



ప్రజా మంటలు ఏప్రిల్ 8 గొల్లపల్లి సూపర్వేజర్ మమత పర్యవేక్షణ లో లక్ష్మీపురం అంగన్వాడి కేంద్రం- 01 లో అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఆచార్యులు ఆనంద్, అంగన్వాడి టీచర్ మ్యాడవరం స్వప్న, పిల్లలు తల్లిదండ్రులు ఆయా లక్ష్మి

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



తిమ్మాపూర్ ఏప్రిల్08 (ప్రజామంటల) : తెలంగాణ రైతులు పండించిన యాసంగి వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు మరియు రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యుడు డా.రసమయి బాలకిషన్ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం యాసంగి వడ్లను కొనుగోలు చేయాలని నుస్తులాపూర్ గ్రామంలో ప్రతి ఇంటిపై నల్లజెండ ఎగురవేసిన అనంతరం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో నుస్తులాపూర్ గ్రామంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ దిష్టి బొమ్మతో శవయాత్ర నిర్వహించి రాజీవ్ రహదారిపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ రావుల రమేష్, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, మండల కొఆప్షన్ సయ్యద్ తాజోద్దీన్, గ్రామ కోఆప్షన్ కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి నాయకులు తమ్మనవేని శ్రీనివాస్, అజహరుద్దీన్, నూనె సురేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ స్కూల్ ను పరిశీలించిన సర్పంచ్ - తర్రె ప్రభలత



రుద్రంగి, ఏప్రిల్ 08 (ప్రజామంటలు) : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం కస్తూర్బా గాంధీ స్కూల్ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ తర్రే ప్రభలత మనోహర్ అనంతరం వారు మాట్లాడుతూ.. పిల్లలు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదుగాలని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే మహిళలు ఉన్నత స్థానానికి ఎదుగలంటే ముఖ్యంగా చదువుకోవాలని మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థానానికి ఎదుగాలంటే చిన్నప్పటి నుండి శ్రద్ద వహించి క్రమశిక్షణగా భవిష్యత్ ప్రారంభించుకోవాలని సూచించారు.

# కేంద్రమే వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**పట్టణంలో ఇండ్లపై నల్ల జెండాలు ఎగరేస్తూ నిరసన**

**బల్దియా చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి.**



జగిత్యాల ఏప్రిల్ 08(ప్రజా మంటలు) : బిజెపి కేంద్ర ప్రభుత్వ రాష్ట్రాల పట్ల ద్వంద్వ వైఖరి పాటించడం, మన రాష్ట్రం లో ఉన్న బీజేపీ ఎంపీలు పూటకో మాట మారుస్తున్నారమీ, వరి వేయండి కేంద్ర ప్రభుత్వం తో కొనుగోలు చేపించడం మా బాధ్యత అన్న బిజెపి నాయకులు, ఇప్పుడు చేతులెత్తేసి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలనాదం వారి ద్వంద నీతికి నిదర్శనమని బల్దియా చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి అన్నారు. అసలు రాష్ట్రంలో ఉన్న బీజేపీ నాయకులు తెలుసును వారి ధాన్యాన్నిఎఫ్ సి ఐ ద్వారా కేంద్రమే కొంటుందని, ఎప్పుడు తెలంగాణ ప్రభుత్వం పైన అసత్య ప్రచారాలు చేయడం తప్ప మీ నాయకులు చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని రాష్ఠం లో ఉన్న బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం తో వారి ధాన్యాన్ని కొనుగోలు చూపించి రాష్ట్రం లో ఉన్న రైతన్నల ను ఆదుకోవాలని హెచ్చరించారు. కౌన్సిలర్ అల్లే గంగసాగర్, తెరాస నాయకులు ఆడెపు సత్యం, అజ్జు, కొలగాని సత్యం, నర్సింగ రావ్, కూతురు శేఖర్, రామాలయం కమిటీ చైర్మన్ కాశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఇంటింటికి తిరిగి పంపిణీ



జగిత్యాల ఏప్రిల్ 8(ప్రజా మంటలు : మోతే గ్రామానికి చెందిన 4 గురు ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 4 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి స్వయంగా అందజేసి,అనంతరం గ్రామానికి చెందిన శేకర్ కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12 వేల చెక్కును శేకర్ ఇంటికి వెళ్ళి అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ .వెంట మండల,గ్రామ టీఆర్ఎస్ ప్రజా ప్రతినిదులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం, జగిత్యాల అర్బన్ మండల మోతే గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ లో రైతు పండించిన యాసంగి పంట ను కొనుగోలు చేయాలని నల్ల జెండాలను ఇళ్ల పై ఎగురవేసి,నల్ల జెండా లతో రైతులు,నాయకులతో కలిసి బైక్ ర్యాలీ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

## పెద్దమతల్లి సన్నిధిలో ప్రత్యేక పూజలు



సికింద్రాబాద్, ఏప్రిల్ 08 ( ప్రజామంటలు ): జాతీయ కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ సంఘ నాయకులు గణేశ్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్ లు రఘునాథపురం లోని నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల యాదాద్రి మండలం రఘునాథపురం లో స్థానిక 150 ముదిరాజ్ కుటుంబాలు అంతా కలసి సమిష్టిగా విరాళాలు పోగుచేసి తమ కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించారని వారు పేర్కొన్నారు. ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ సోదరులను చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు వెంకటేశ్వర్, గణేశ్, సతీష్ లు తెలిపారు.

## ఆశా వర్కర్లకు స్మార్ట్‌ఫోన్ పంపిణీ



తరిగొప్పుల ఏప్రిల్ 8 (ప్రజామంటలు): మండల కేంద్రంలో ఎంపీపీ హరిత సుదర్శన్ గౌడ్, జెడ్ పి టి సి పద్మజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు స్మార్ట్ ఫోన్స్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణ చందర్ గారు, గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎం పి టి సి అర్జున్ మధు సుధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగలి జగన్మోహన్ రెడ్డి, చెన్నూరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాసానికి రూ.50 వేల విలువైన నిత్యవసర వస్తువుల పంపిణీ



జగిత్యాల ఏప్రిల్ 8(ప్రజా మంటలు ) సేవాభారతి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ లో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం కు జగిత్యాల పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్ దంపతులు రూ.50 వేల విలువైన నిత్యావసర వస్తువులను అందజేశారు. విదేశాల్లో ఉంటున్న గట్టు సతీష్ శ్రీలత దంపతుల మనుమరాలు కియారా పుట్టిన రోజును పురస్కరించుకొని ఆవాస విద్యార్థులకు అవసరమైన పరుపులు, బకెట్లు, మగ్గులు, ఇతర నిత్యావసర వస్తువులు సుమారు రు.50 వేల విలువైనవి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలకు పైగా ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఆసరాగా నిలిచి వారిని ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్న వాల్మీకి ఆవాసానికి దాతలు చేయూతను అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి కియారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వాసవి మహిళా సంఘ సభ్యులు, ఆవాస కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జనగామ డైమండ్ ఆధ్వర్యంలో చలివేంద్రం



జనగామ ఏప్రిల్ 8 ( ప్రజామంటలు):లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ 2021- 22 ఇయర్ గవర్నర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి అఫీషియల్ విజిట్ లో భాగంగా స్థానిక సూర్య మెడికల్ హాల్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు. అఫీషియల్ విజిట్ లో స్క్రాప్ బుక్, మినిట్స్ బుక్ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్ తో పాటు ఆర్ .సి ఈదులకంటి ప్రతాపరెడ్డి, లయన్ కుందురి వెంకట రెడ్డి, లయన్ పుట్ట హరికిషన్, చార్టెడ్ ప్రెసిడెంట్ గట్టు వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ గందె వేణు, లయన్ కృష్ణారెడ్డి, లయన్ చంద్రగిరి ప్రసాద్, క్లబ్ సభ్యులు లయన్ గౌడిశాల శివరామకృష్ణ, లయన్ పులిగిల్ల సంజయ్, లయన్ శ్రీశైలం పాల్గొన్నారు

## విద్యుత్ ఉద్యోగికి సన్మానం

జగిత్యాల ఏప్రిల్ 08 )ప్రజా మంటలు) : తెలంగాణా విద్యుత్ ఉద్యోగుల సంఘం (327) కంపంనిసెక్రెటరిగా ఎన్నికై జగిత్యాల జిల్లాకు వచ్చిన కె. శ్రీనివవాస్ ను జగిత్యాల ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏ ఈ .శ్రీధర్,అతిథులుగా కంపనీ ప్రెసిడెంట్-2. మహేందర్, గ్యాలరెడ్డిహాజరయ్యారు. . కె.తిరుపతి అధ్యక్షత వహించినారు జిల్లా సెక్రటబు ఎన్ రామ్ జి,, వర్కింగ్ ప్రపడెంట్ ఎ. ప్రమోద్ కుమార్, కె.శేఖర్, ట్రెజరర్ బి. ప్రకాష్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్, సెక్రెటరీ కె. రాజమల్లు, మెటపల్లి, డివిజన ప్రెసిడెంట్ కె. వేణుగోగోపాల్, సెక్రెటరీజె.హరి ప్రసాద్ లు పాల్గొన్నారు.

## 18 మంది కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి


**పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి.**
**హెడ్ కానిస్టేబుల్స్ గా 18 మందికి పదోన్నతులు**
**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సింధు శర్మ**



జగిత్యాల ఏప్రిల్ 8(ప్రజా మంటలు ) జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా పరిధిలో కానిస్టేబుళ్లు గా విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతులు పొందిన 18 మంది కి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నంను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు., ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులు పోలీసు శాఖలో రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు,గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.

## అధికారులు, సిబ్బందితో సమీక్షా

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ చేర్ పర్సన్ డా.బోగ శ్రావణి**



జగిత్యాల ఏప్రిల్ 8(ప్రజా మంటలు ) మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశము ఏర్పాటు చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్ ఇట్టి సమీక్ష సమావేశం యందు కార్యాలయ విభాగ అధికారులు మరియు వార్డు అధికారుల పనితీరుపై, ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని, పట్టణ ప్రజలకు నిరంతరం సేవల్లో ఆటంకం కలగకుండా చూడాలన్నారు. సిబ్బంది అందరూ కలిసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు... రెవిన్యూ సిబ్బంది సాంకేతిక విద్యార్థులను ఎంగేజ్ చేసుకొని భువన్ మ్యాపింగ్ కంప్లీట్ చేయలని తెలిపారు. భువన్ త్వరగా పూర్తి చేయలని ఆదేశించారు. అలాగే 5% రాయితీ పై ప్రజలకు అవగాహన కల్పించాలని పన్నులు వసూలు చేయలని తెలిపారు.

## ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి...!

**సర్పంచ్ రాగి సాగరిక శ్రీనివాస్**



రాయికల్ ఏప్రిల్ 08(ప్రజా మంటలు ) త్వరలో జరుగనున్న పదోతరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ ఫలితాలు సాధించాలని సర్పంచ్ రాగి సాగరిక శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండలం తాట్లవాయి ప్రభుత్వం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది.విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనను అతిథులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు.రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు.తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.అనంతరం సర్పంచ్ రాగి సాగరిక శ్రీనివాస్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెన్న కరుణాకర్,ఎస్ఎంసీ చైర్మన్ రాగి శ్రీనివాస్, వైస్ చైర్మన్ లావణ్య మల్లేష్, ఉపాధ్యాయులు దేవేందర్, రాజు, సత్యం, రవికుమార్, లావణ్య,చంద్ర కళ, సాగరిక, పరమేశ్వర్, శ్రీధర్, నాయకులు కంది రంజిత్, మహిపాల్,గంగాధర్,పర్వీన,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మాదిరి అంగన్వాడి యాప్ ను ప్రారంభించిన కలెక్టర్ రవి

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**
**రెండు దశల్లో మాదిరి అంగన్వాడి యాప్ అమలు**
**10 మోడల్ అంగన్వాడీ కేంద్రాల రూపకల్పన**
**నెల లోపు స్విమ్మింగ్ పూల్ వాడుకలోకి తేవాలి**



జగిత్యాల ఏప్రిల్ 08 (ప్రజామంటలు) : సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా మాదిరి అంగన్వాడీ యాప్ ను వివేకానంద మినీ స్టేడియం లో కలెక్టర్ ప్రారంభించారు. రంగారెడ్డి, జగిత్యాల జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అంగన్వాడి యాప్ ను అమలు చేసేందుకు నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో 5 అంగన్వాడీ కేంద్రాల్లో సదరు యాప్ ను వినియోగించి, వచ్చిన అభిప్రాయాల ఆధారంగా అవసరమైన అదనపు లక్షణాలను యాప్ లో జత చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి టీచర్లు, సహాయకులు మానవతా కోణంలో తమ విధులు నిర్వహించాలని, సామాజిక స్పృహతో గర్భిణీ మహిళలకు అవసరమైన సహకారం అందజేయాలని సూచించారు.మంచి ప్రతిభ కనబరిచిన 10 అంగన్వాడీ కేంద్రాలను గుర్తించి,2 మాసాల్లో మోడల్ అంగన్వాడి కేంద్రాలు గా తీర్చిదిద్దుతామని కలెక్టర్ తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సీడీపీవోలు, మాస్టర్ ట్రైనర్స్, సంబంధిత అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిల్లర్ల దగ్గర కమీషన్ల కోసమే వడ్ల పంచాయితీ

**బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి**



కొమురంభీం ఆసిఫాబాద్,ఏప్రిల్8: మిల్లర్ల దగ్గర కమీషన్ల కోసమే కేసీఆర్ బాయిల్డ్ రైస్ పంచాయతీ పెట్టారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. చేతకాకనే వరిధాన్యం పంచాయతీ పేరుతో టీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందన్నారు. ప్రాణహిత నుంచి రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లిస్తానని చెప్పిన కేసీఆర్ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. కొమురంభీం జిల్లా కౌటాల తుమ్మిడిహెట్టి దగ్గర జరిగిన పాల్వాయి హరీష్ బాబు ప్రాణహిత జలసాధన పాదయాత్ర ముగింపు సభలో మాట్లాడారు వివేక్ వెంకటస్వామి. కాళేశ్వరంలో ఎక్కువ కమీషన్లు రావడం వల్లే ప్రాణహిత ప్రాజెక్టుపై కేసీఆర్ చిన్నచూపు చూస్తున్నారన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును బీజేపీ మేనిఫెస్టోలో పెట్టించే బాధ్యత తాను తీసుకుంటాన్నారు. ÷లంగాణ ప్రాజెక్టుల్లో దోచుకుని ఆంధ్ర కాంట్రాక్టర్లు ప్రపంచంలోనే పెద్ద ధనవంతులయ్యారు. ÷త్యం ప్రజల గురించే ఆలోచించి గొప్ప పేరు సంపాదించిన నాయకుడు పాల్వాయి పురుషోత్తం రావ్, కాకా వెంకటస్వామి సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికుల హక్కుల కోసం అశేష కృషి, పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రాణహిత ప్రాజెక్టు కోసం వైఎస్సార్ ను ఒప్పించి పనులు ప్రారంభమయ్యేలా చేసిన వ్యక్తి కాకా వెంకటస్వామి అని తెలిపారు. ఆంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణ ప్రాజెక్టుల్లో దోచుకొని ప్రపంచంలోనే పెద్ద ధనవంతులయ్యారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో డబ్బులు దోచుకున్న కేసీఆర్.. కొడుకును సీఎం చేసి తాను కేంద్రానికి వెళ్లాలని చూస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల్లో కేసీఆర్ 500 కోట్లు ఖర్చుపెట్టాడని.. అదంతా ప్రజల సొమ్ము అన్నారు. ప్రజల సొమ్మును దోచుకొని రాజకీయ, కుటుంబ భవిష్యత్తు కాపాడుకుంటున్నాడని అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నిక ఫలితాలతో కేసీఆర్ కి ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని, కారు.. సారు.. పదహారు కాస్త ఏడు స్థానాలైందని వివేక్ వెంకటస్వామి ఎద్దేవా చేశారు. పోడు భూములకు పట్టాల హామీ ఏమైందని.. పోడుభూముల్లోకి వస్తే కఠినంగా వ్యవహరించాలని అధికారులకు కేసీఆర్ అనధికార ఉత్తర్వులు జారీ చేశారని ఆయన ఆరోపించారు. శ్రీలంక, పాకిస్తాన్ దేశాలు అప్పులు చేసి నాశనం దిశగా వెళ్తున్నాయని, కేసీఆర్ మనరాష్ట్రాన్ని కూడా అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నాడన్నారు. డబ్బులతోనే వచ్చే ఎన్నికల్లో గెలుస్తన్న ధీమా కేసీఆర్ కి ఉంది, ఒక్కో నియోజకవర్గంలో 50కోట్లు ఖర్చు చేయబోతున్నారని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లి కేంద్రం రాష్ట్రానికి ఇచ్చే సహాయం గురించి వివరించాలని ఆయన సూచించారు.

## గిరిజనులకు అండగా నిలబడ్డ కెసిఆర్

హైదరాబాద్,ఏప్రిల్8: సబ్బండవర్ణాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆయన కలలను నిజం చేయడంలో మనమంతా వారధులుగా పని చేయాలని అన్నారు. రాష్ట్ర గిరిజన సహకార సంస్థ(జీ.సి. సి) చైర్మన్ గా నియామకమైన రమావత్ వాల్యా నాయక్ శుక్రవారం దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లో బాధ్యతల స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో గిరిజనుల సమగ్ర వికాసానికి పాల్పడింది ఎవరో ఆలోచించాల్సిన అవసరం గిరిజనలపై ఉందన్నారు. జిసిసి చైర్మన్ గా నేడు బాధ్యతలు స్వీకరించిన వాల్యా నాయక్ జీసిసిని మరింత ముందుకు తీసుకెళ్లాలి.

జిసిసి గతంలో లాభదాయకంగా లేదు. జిసిసి ఉద్యోగులుగా పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబాల్లో కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని, వారిని కూడా అభివృద్ధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారన్నారు.

కార్యక్రమంలోమంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, జి.సి.సి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.



మల్యాల ఏప్రిల్ 08 (ప్రజా మంటలు) : మల్యాల మండలంలోని శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ 14 మంది లబ్ధిదారులకు ఇంటింటికి తిరిగి కల్యాణలక్ష్మి చెక్కులు మేనమామ కట్నం కింద చీరలను అందజేశారు. ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, సింగిల్విండో చైర్మన్ సర్పంచులు ఆయా గ్రామాల ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ విఠల్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి



భీమదేవరపల్లి ఏప్రిల్ 08 (ప్రజామంటలు) : మండలం లోని ములుకనూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న విఠల్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి లభించింది. గురువారం పదోన్నతి లభించిన విఠల్ హెడ్ కానిస్టేబుల్ శుక్రవారం సీపీ మరియు ఉన్నత అధికారులను కలిసి, పదోన్నతి కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీపీ తరుణ్ జోషి మాట్లాడుతూ, పదోన్నతి పొందిన విఠల్ కు శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన వారు మరింత నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు అండగా ఉంటూ, వారికి న్యాయం చేయాలన్నారు. పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చే విధంగా విధినిర్వహణలో ఉండాలని ఆకాంక్షించారు.



సారంగాపూర్ లో కేంద్ర ప్రభుత్వం దిష్టి భోమ్మ శవయత్రలో పాల్గొని ప్రభుత్వ పాడే మోసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

## మున్సిపాలిటీలో పనులని పరిశీలించిన అదనపు కలెక్టర్ వినోద్ కుమార్.



జగిత్యాల ఏప్రిల్ 08 (ప్రజామంటలు) : రంజాన్ మాసము ప్రారంభం అయిన దృష్ట్యా మాజిదుల పరిసరములలో పారిశుధ్యము మెరుగ్గా నిర్వహించాలని, ప్రజల భద్రత దృష్ట్యా రహదారులపైకి ఎంక్రోచ్ అయిన వాటిని వెంటనే తొలగించాలని అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ-శ్రమ్ లో లబ్ధిదారులు అందరిని రిజిస్టర్ చేయించుకొనుటకు అవగాహన కల్పించారని. ప్రణాళిక బద్ధముగా పారిశుధ్య నిర్వహణ మరియు అభివృద్ధి పనులను నిర్వహించలని అధికారులకు తెలిపారు., పట్టణ ప్రజలు ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా 5% రాయితీ తో ఇంటి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధి సహకరించాలని కోరారు. ఆయన పట్టణం లోని నిజామాబాద్ రోడ్, ఇస్లాంపురా, ఇద్గ ఏరియాలలో సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి, డి.ఈ రాజేశ్వర్, ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ మరియు మెప్మా సిబ్బంది ఉన్నారు.

## ధర్మపురి స్టేషన్ నుండి నలుగురికి పదోన్నతులు



ధర్మపురి ఏప్రిల్ 8 ప్రజా మంటలు: ధర్మపురి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న నలుగురు సీనియర్ కానిస్టేబుల్స్... హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లాలో పలు స్టేషనులలో కానిస్టేబుళ్లు గా విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతులు పొందిన 18 మందికి అదనపు ఎస్పీ రూపేష్ , డీఎస్పీ ఆర్. ప్రకాష్ తదితరుల సమక్షంలో కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నంను అలంకరించారు. ధర్మపురి స్టేషన్ కు చెందిన ఎరువ ఇన్నారెడ్డి,పులి రవికుమార్, రాచకొండ నర్సింగరావు, రామస్వామిలతో పాటు...బడుగు కొమురయ్య, నేవురి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ష రాజు, ఐలనేని రాజేశ్వరరావు, బద్దం రవీందర్ రెడ్డి, షేక్ హబీబ్, గడిలా రవి, అసంపల్లి శంకరయ్య,అహ్మద్ పాషా, దుబ్బాక మోహన్, అంపజ్వల కోటేశ్వర రాజు, హరిచంద్ర సురేష్ బాబు, చిట్యాల రాజేంద్ర ప్రకాష్, మహమ్మద్ గయసుద్దీన్ పదోన్నతులు పొందిన వారిలో ఉన్నారు

# మిషన్ ఇంపాజిబుల్ బాగుంటుందన్న చిరు



'మిషన్ ఇంపాజిబుల్' ఓ మంచి చిత్రమని, చిన్నపిల్లల సినిమా అని కాకుండా అందరూ తప్పకుండా చూడాల్సిన చిత్రమని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఇందులో ఉన్న ఆర్ట్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. నా మాట నమ్మి ఈ సినిమాకు వెళ్లిన ఎవరూ నిరుత్సాహపడరని కితాబునిచ్చారు. ఇకపోత తాను రాజకీయాల్లోకి వెళ్లడం వల్ల తాప్సీలాంటి ఆర్టిస్ట్‌లతో నటించే అవకాశం దక్కలేదు. ప్రతిభ ఉన్న ఇలాంటి ఆర్టిస్ట్‌లను చూసినప్పుడు నేనెందుకు రాజకీయాల్లోకి వెళ్లానా అనిపిస్తుంది. అవకాశం వస్తే తాప్సీతో సినిమా చేయాలనుందని కూడా మెగాస్టార్ చిరంజీవి అన్నారు. తాప్సీ కీలక పాత్రలో స్వరూప్ ఆర్.ఎస్.జె. దర్శకత్వంలో నిరంజన్‌రెడ్డి, అన్వేష్ రెడ్డి నిర్మించిన 'మిషన్ ఇంపాజిబుల్' చిత్రం ప్రీ రిలీజ్ వేడుకకు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ చిత్రంలో తాప్సీతోపాటు నటించిన ముగ్గురు పిల్లల్ని చూస్తే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొచ్చాయి. చిన్న పిల్లలు ఉన్నారు కదా అని ఇది చిన్న సినిమా కాదు. మంచి సినిమా. నిరంజన్ రెడ్డి సుప్రీం కోర్డు న్యాయవాదిగా బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు నిర్మాతగా సినిమాలు తీయడం ఆశ్చర్యం కలిగింది. అతి తక్కువ సమయంలో నిరంజన్‌రెడ్డి దగ్గర మనిషి అయిపోయారు. ఆయన మీదున్న ప్రేమతో ఈ వేడుకకు వచ్చాను. 'ఆచార్య' షూటింగ్‌లో 'మిషన్ ఇంపాజిబుల్' చిత్రం గురించి చెబుతుండేవారు. ఈ సినిమా చూసి నచ్చితే ఫంక్షన్‌కి రమ్మని నిరంజన్ చెప్పారు. సినిమా ఫ్యాబులస్‌గా ఉందని అన్నారు.



## సెట్స్‌లోకి వెళ్లే వరకు హీరోలెవరో తెలీదు నటి శ్రియ సంచలన విషయం

విభిన్న కథలను ఎంచుకుంటూ తన అందం, అభినయంతో సినీరంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రియాశరణ్. సినిమాల్లో ప్రతి పాత్రకు తన నటనతో ఆ పాత్రలకు తనను తప్ప వేరే హీరోయిన్‌ని ఊహించుకోలేనంతగా ఆ పాత్రలలో ఒదిగి పోతుంది. ఈమె దాదాపు సీనియర్ స్టార్ హీరోలందరితో కలిసి నటించింది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, హిందీ భాషల్లో సినిమాలను చేస్తూ తీరిక లేకుండా షూటింగ్‌లలో బిజీ బిజీగా గడుపుతుంది. ప్రస్తుతం ఈమె ఐదు సినిమాలలో నటిస్తుంది. లేటెస్ట్‌గా ఈమె 'ఆర్ఆర్ఆర్' సినిమాలో బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ భార్యగా నటించింది. తాజాగా ఈమె 'ఆర్ఆర్ఆర్' గురించి కొన్ని విషయాలను వెల్లడించింది. శ్రియా ఇంకా ఆర్ఆర్ఆర్ సినిమా చూడలేదని, ఎంత ప్రయత్నించినా టిక్కెట్లు దొరకడం లేదని తెలిపింది. అయితే ఈ చిత్రంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్‌లు హీరోలుగా నటిస్తున్న విషయం తాను షూటింగ్‌కు వెళ్ళే వరకు తెలియలేదని పేర్కొంది. రాజమౌళి సినిమా అనగానే ఎవరు హీరో అని తెలుసుకోకుండానే ట్రిపుల్‌ఆర్ సినిమాకు సైన్ చేశానని తెలిపింది. గతంలో శ్రియా రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్ నటించిన 'ఛత్రపతి' సినిమాలో నటించింది. శ్రియా ప్రస్తుతం 'దృశ్యం-2' హిందీ రీమేక్‌లో నటిస్తుంది. దీనితో పాటుగా కన్నడలో ఉపేంద్ర హీరోగా నటిస్తున్న 'కబ్జా'లో కీలకపాత్రలో నటిస్తుంది.

## థియేటర్లలోకి మరో మూడు సినిమాలు

'ట్రిపుల్ ఆర్' హంగామా తరవాత ఇప్పుడు మూడు సినిమాలు థియేటర్లలో విడుదల కాబోతున్నాయి. ఇందులో తాప్సీ కీలక పాత్ర పోషించిన 'మిషన్ ఇంపాజిబుల్' ఒకటి. 'ఆచార్య' సినిమాను నిర్మిస్తున్న మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్ సంస్థ దీన్ని నిర్మిస్తుండటంతో సహజంగానే ఈ ప్రాజెక్ట్ పై జనాలలో కొద్ది పాటి ఆసక్తి నెలకొంది. ఇక శుక్రవారం విడుదల కాబోతున్న మరో సినిమా 'సేవాదాస్'. దేశవ్యాప్తంగా దాదాపు 18 కోట్ల మంది గిరిజనులు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. దాంతో వారి ఆరాధ్య దైవమైన సేవాలాల్ ఇతివృత్తాన్ని బంజారా భాషలో 'సేవాదాస్' పేరుతో తన మిత్రులతో కలిసి సినిమాగా తీశారు బాబూ చౌహాన్. ఇటీవల కాలంలో బంజారా చిత్రాలు సైతం తెలుగునాట రూపుదిద్దుకుంటున్నాయి. ఇదీ అదే తరహా సినిమా. సుమన్, భానుచందర్ వంటి సీనియర్ నటులు ఇందులో కీలకపాత్రలు పోషించారు. ఇక మరో చిత్రం 'మోర్బియస్'. జారెడ్ లెటో, మాట్ స్మిత్, జారెడ్ హ్యారిస్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాను మార్వెల్ కామిక్స్‌ను బేస్ చేసుకొని డానియల్ ఎస్పినొస తెరకెక్కించాడు. సూపర్ హీరో ఫాంటసీలో ఈ చిత్రాన్ని కొలంబియా పిక్చర్స్, మార్వెల్ ఎంటర్ టైన్ మెంట్స్ కలిసి సంయుక్తంగా నిర్మించాయి.

## ఇక కొరటాలతో జతకట్టనున్న ఎన్టీఆర్

ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు కొత్త చిత్రం షూటింగ్‌లో జాయినవుతాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై తారక్ వైపు నుంచే స్పష్టత వచ్చింది. ఎన్టీఆర్ తదుపరి చిత్రం కొరటాల శివ దర్శకత్వంలో రూపొందనున్న విషయం తెలిసిందే. 'జనతా గ్యారేజ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న రెండో సినిమా ఇది. ఇటీవల బాలీవుడ్ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి మాట్లాడిన ఎన్టీఆర్.. జూన్ తొలివారం నుంచి షూట్‌లో పాల్గొనబోతున్నట్టు చెప్పాడు. అతనికిది ముప్పయ్యో సినిమా. పైగా 'ఆర్ఆర్ఆర్' లాంటి భారీ చిత్రం తర్వాత వస్తూండటంతో అంచనాలు పెరుగుతాయి. అందుకు తగ్గట్టుగా కాన్సెప్ట్‌తో పాటు తన మేకోవర్ విషయంలోనూ స్పెషల్ కేర్ తీసుకుంటున్నాడట. ఆరు నుంచి ఎనిమిది కిలోల వరకు బరువు కూడా తగ్గబోతున్నాడట. ఆలియాభట్ హీరోయిన్‌గా నటించనున్నట్టు టాక్. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంస్థలు కలిసి నిర్మించనున్న ఈ చిత్రానికి అనురుధ్ సంగీతం అందించనున్నాడు. మరోవైపు 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లోనూ ఎన్టీఆర్ ఓ సినిమా యాక్సెప్ట్ చేశాడు. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావలసి ఉంది.



# రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు' ముహూర్తం ఖరారు

రవితేజ వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్దకు వచ్చేందుకు సిద్దం అవుతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే ఖిలాడి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. త్వరలోనే రామారావు ఆన్ డ్యూటీ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అయ్యాడు. మరో వైపు ఈయన నటిస్తున్న ధమాకా సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. మరో వైపు చిరంజీవితో కలిసి వాల్తేరు వీరన్న సినిమాలో బాబీ దర్శకత్వంలో నటిస్తున్నాడు. ఇన్ని సినిమాలు కాకుండా రాక్షసుడు అనే సినిమాను కూడా ఇప్పటికే ప్రారంభించాడు. ఈ ఏడాది రవితేజ సినిమాల జాతర కంటిన్యూ అన్నట్లుగా మరో సినిమాను మొదలు పెట్టేందుకు రవితేజ సిద్దం అయ్యాడు. ఆమద్య రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో 'టైగర్ నాగేశ్వరరావు' అనే సినిమా ను ప్రకటించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా ఈ సినిమా అనుకున్నా కొన్ని కారణాల వల్ల రవితేజ వద్దకు వచ్చింది.రవితేజ ఖచ్చితంగా టైగర్ నాగేశ్వరరావు పాత్రకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తాడని ప్రతి ఒక్కరు నమ్మకంగా ఉన్నారు. ఈ సమయంలో రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి ఆయన అభిమానుల్లో ఆనందాన్ని నింపింది. ఏప్రిల్ 2వ తారీకున ఈ సినిమా ముహూర్తం ను ఖరారు చేయడం జరిగింది. అంతే కాకుండా ఆ రోజు రవితేజ టైగర్ నాగేశ్వరరావు లుక్ ను కూడా రివీల్ చేస్తారట. టైగర్ నాగేశ్వరరావు ఒక గజ దొంగగా పేరు మోశాడు. ఆయన ఎంతో మందికి సాయం చేయడం తో పాటు ఎన్నో దొంగతనాల కేసుల్లో దోషిగా ఉన్నాడు. ఆయన పోలీసులకు అప్పట్లో చుక్కలు చూపించాడు అనేది టాక్. ఆయన దొంగతనాల వెనుక ఒక మంచి ఉద్దేశ్యం ఉండేది అంటూ కథలు కథలుగా చెప్పుకుంటూ ఉంటారు. అసలు విషయం ఏంటీ అనేది తెలియదు. రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మించబోతున్న ఈ సినిమా లో టైగర్ నాగేశ్వరరావు జీవిత చరిత్రను కాస్త కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా రవితేజ ఇమేజ్ కు తగ్గట్లుగా తెరకెక్కించబోతున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. ఏప్రిల్ 2న సినిమా షూటింగ్ ప్రారంభం అంటూ ప్రకటించేందుకు షేర్ చేసిన పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. తాళం పగులకొట్టి.. దానికి రక్తం ఉండటంతో కాస్త ఎక్కువ ఆసక్తిని కలిగేలా చేస్తుంది అనడంలో సందేహం లేదు. టైగర్ నాగేశ్వరరావు గా రవితేజ లుక్ ఎలా ఉండబోతుంది అనేది ప్రతి ఒక్కరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.




## వైవిధ్య పాత్రల్లో ముందుంటున్న సేతుపతి



వైవిధ్య భరిత పాత్రలను ఎంచుకుంటూ విలక్షణమైన నటనతో ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు విజయ్ సేతుపతి. పాత్ర నచ్చితే నిడివి ఎంతుంది అని ఆలోచించకుండా ఆ పాత్రకు ఎంత వరకు న్యాయం చేయగలను అని ఆలోచించే అతికొద్ది మంది నటులలో విజయ్ సేతుపతి ఒకడు. తమిళంలో స్టార్ హీరోగా కొనసాగుతూనే కీలకపాత్రలలో కూడా నటించడానికి సిద్ధంగా ఉంటున్నాడు. ఈయన లెటెస్ట్‌గా నటించిన చిత్రం 'కాతువాకుల రెండు కాదల్'. నయనతార, సమంత హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రాన్ని నయనతార ప్రియుడు విఘ్నేష్ శివన్ తెరకెక్కించాడు. ఈ చిత్రం లేటేస్ట్‌గా షూటింగ్ పూర్తీ చేసుకుంది. సమంత తన ఇన్స్టాగ్రామ్‌లో షూటింగ్‌కు సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తూ 'సినిమా కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. ఈ చిత్రం ఏప్రిల్ 28న విడుదల కానున్నట్లు' సమంత పేర్కొంది. ట్రైయాంగిల్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని రౌడి పిక్చర్స్, సెవన్ స్క్రీన్ బ్యానర్లపై లలిత్ కుమార్‌తో కలిసి నయనతార, విఘ్నేష్ శివన్‌లు స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు.

# 14న ఓటిటిలోకి రానున్న జేమ్స్

దివంగత నటుడు, కన్నడ పవర్‌స్టార్ పునీత్ రాజ్‌కుమార్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేంకగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. 'అప్పు' అంటూ ఆయన అభిమానులు ప్రేమగా పిలుచుకునే కన్నడిగుల ఆర్యాధ్య నటుడు పునీత్ రాజ్ కుమార్. పునీత్ హఠాన్మరణం యావత్ పరిశ్రమను తీవ్ర దిగ్భ్రాంత్రికి గురి చేసింది. అప్పు చివరిసారిగా నటించిన చిత్రం 'జేమ్స్'మార్చి 17న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మార్చి 25వరకు కర్ణాటక అన్ని థియేటర్లో జెమ్స్ మూవీ మాత్రమే ప్రదర్శించారు. అప్పును చివరి సారిగా తెరపై చూసి కన్నీటి పర్యంతం అయ్యారు పునీత్ అభిమానలు. ఆయన్ను తలుచుకుంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. తాజాగా 'జేమ్స్' మూవీ ఓటీటీ విడుదల తేది ఖరారైంది. ఏప్రిల్ 14 నుంచి సోనీ లివ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులకు మరింత చేరువకానుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com